1st Year
Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
RNI : APTEL / 2023 / 89152
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF PEN RK

సంపుటి : 2 సంచిక : 244 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 03 ఆగస్టు 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 244 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 03 August 2025 PAGES : 8 PRICE : 3/-

# రైతుల ఖాతాల్లోకి రూ.7000

## 'అన్నదాత సుఖీభవ'కు చంద్రబాబు శ్రీకారం!



'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' పథకాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు

రాష్ట్రవ్యాప్తంగా 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.7,000 జమ

ఏటా రూ.20,000 ఇస్తామన్న హామీలో

భాగంగా తొలి విడత సాయం విడుదల

ప్రకాశం జిల్లా, దర్శి మండలం వీరాయపాలెంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం

వ్యవసాయానికి సాంకేతికతను జోడించి రైతులకు అండగా ఉంటామని వెల్లడి

ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

అమలు చేస్తామని ప్రకటన

2

## ట్రంప్ 'డెడ్ ఎకానమీ' వ్యాఖ్యలు.. మోదీ స్ట్రాంగ్ కౌంటర్



భారత్ ఆర్థిక వ్యవస్థను ఉద్దేశిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. 'డెడ్ ఎకానమీ' అంటూ ఆయన చేసిన విమర్శలపై భారత ప్రధాని నరేంద్రమోదీ పరోక్షంగా స్పందించారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఎదిగే దిశగా భారత్ పరుగులు పెడుతోందని మోదీ తెలిపారు. అంతేకాదు.. ట్రంప్ టారిఫ్‌ల వేళ స్వదేశీ ఉత్పత్తులను పెంచాలంటూ పిలుపునిచ్చారు.

ఉత్తరప్రదేశ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ వారణాసిలో నిర్వహించిన ర్యాలీలో మాట్లాడారు. "ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి నెలకొంది. అన్ని దేశాలు తమ తమ సొంత ప్రయోజనాల పైనే ఎక్కువగా దృష్టిపెడుతున్నాయి. భారత్ కూడా అతిత్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థికశక్తిగా మారనుంది. అందువల్ల ఇప్పుడు మన ఆర్థిక ప్రయోజనాలపై మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటోంది. రాజకీయ పార్టీలు కూడా విభేదాలను పక్కనబెట్టి 'స్వదేశీ' ఉత్పత్తుల విప్లవానికి నడుంబిగించాలి. కేవలం భారతీయులు తయారుచేసిన వస్తువులను మాత్రమే కొనుగోలు చేయాలి" అని మోదీ పిలుపునిచ్చారు.

ఇటీవల భారత్-రష్యా బంధంపై ట్రంప్ స్పందిస్తూ.. ఇద్దరూ వారి మృత ఆర్థికవ్యవస్థలను దిగజార్చుకోనీయండని, కలిసి మునగనీయండని విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. అంతకుముందు న్యూదిల్లీపై 25శాతం సుంకాలు విధించిన అగ్రరాజ్యాధినేత.. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తే అదనంగా పెనాల్టీలు ఉంటాయని హెచ్చరించారు. -మిగతా 2లో

## రైతులను వేధించినందుకే జగన్‌కు ప్రతిపక్ష హోదా దక్కలేదు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 02)



రైతులను వేధించినందుకే జగన్‌కు ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పల్నాడు జిల్లా యడ్లపాడులో నిర్వహించిన 'అన్నదాత సుఖీభవ' ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన ఎడ్ల ఊరేగింపులో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. " రైతులను ఐదేళ్లపాటు పట్టించుకోని వారు కూడా మాట్లాడుతున్నారు. పెట్టుబడులు రాకుండా తప్పుడు మెయిల్స్ పెట్టేవాళ్లు ప్రజలకు అవసరమా? జగన్ -మిగతా 2లో

## గత ప్రభుత్వం వదిలివెళ్లిన రూ.26వేల కోట్ల అప్పులు తీర్చాం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 02)



గత ప్రభుత్వం వదిలివెళ్లిన రూ.26 వేల కోట్ల అప్పులు తీర్చినట్లు బయో డైవర్సిటీ బోర్డు ఛైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్ అన్నారు. విద్యా ఫీజు, ధాన్యం రైతుల బకాయిలు చెల్లిస్తున్నామన్నారు. శనివారం మంగళగిరిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్లు పెంచి ఇచ్చామని చెప్పారు. ఎన్నికల హామీ మేరకు తల్లికి వందనం ఇస్తున్నామన్నారు. "జగన్ చేసిన విధ్వంసం అంతా ఇంతా కాదు. మేం అధికారంలోకి -మిగతా 2లో

## అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి త్వరలో భూమిపూజ

ముఖ్యమంత్రి చంద్రబాబు భూమి పూజ చేస్తారని వెల్లడి

ఏర్పాట్లను పరిశీలించిన బాలకృష్ణ, సిద్ధాంతి నాగమల్లేశ్వరరావు

21 ఎకరాల విస్తీర్ణంలో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 02)

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఈ నెల 13న బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి ముఖ్యమంత్రి



నారా చంద్రబాబు నాయుడు భూమిపూజ చేయనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను బాలకృష్ణ, ఆయన సన్నిహితులు గాంధీ, సిద్ధాంతి నాగమల్లేశ్వరరావు శనివారం పరిశీలించారు.

ఆసుపత్రి నిర్మాణ ప్రణాళికలను సీఆర్డీఏ అదనపు కమిషనర్ ప్రవీణ్ -మిగతా 2లో

## తూచ్.. ట్రంప్ మాటల్లో నిజమే లేదు భారత ప్రభుత్వ వర్గాలు



2

## మోదీ ప్రభుత్వ విధానాలతోనే దేశ ఆర్థిక వ్యవస్థ నాశనమైంది: జైరాం

(షణ్ముఖ వెలుగు,ఢిలీ,ఆగస్టు 02)

మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐదు విధానాల ప్రభావంతోనే దేశ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా నాశనమైందని కాంగ్రెస్ శుక్రవారం ఆరోపించింది. ప్రభుత్వం, దాని మద్దతుదారులు ఆర్థిక స్థితి వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకొనే పొదుపుగా వ్యవహరిస్తున్నారని ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు. పార్లమెంటు ఆవరణలో రమేశ్ విలేకరులతో మాట్లాడుతూ.. "మోదీ ప్రభుత్వం, మద్దతుదారులు ఒక ఊహా ప్రపంచంలో జీవిస్తున్నారు. ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నదనే విషయం ప్రధాని మోదీకి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లకు తప్ప అందరికీ తెలుసు. దశాబ్ద కాలంలో మోదీ ప్రభుత్వం వరుసగా అమలుచేసిన ఐదు విధానాలతో ఆర్థిక వ్యవస్థ పూర్తిగా నాశనమైంది. దీనికి మరెవరినో బాధ్యులను చేయలేరు. పెద్దనోట్ల రద్దు మన అభివృద్ధిని దెబ్బతీసి దేశంలోని కోట్లమంది జీవనోపాధిని నాశనం చేసింది. -మిగతా 2లో



## ఏపీలో 46 లక్షల మంది రైతులకు ఆర్థిక సాయం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 02)

రాష్ట్రంలో 46 లక్షల మంది రైతులకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేస్తుందని కేంద్ర




గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. లామ్ ఫాంలో ఏర్పాటు చేసిన పీఎం కిసాన్ సమ్మాన్ కార్యక్రమంలో రైతులకు మంత్రి చెక్కులు అందజేశారు. దేశంలోని రైతులకు పెట్టుబడి సాయం చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభినందనీయులన్నారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు రూ.14 వేలు అదనంగా అందజేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు, ఐసీఏఆర్ పదో జోన్ సంచాలకులు ఎస్కేఎన్ మీరా, ఆంగ్రూ వీసీ శారద జయలక్ష్మి దేవి, లామ్ కృషి విజ్ఞాన కేంద్రం అధిపతి యుగంధర్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

## ప్రజలను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు ఏపీ మంత్రులు చేయొద్దు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 02)

గత ప్రభుత్వం చేసిన అప్పులకు ఈ ప్రభుత్వం వడ్డీలు కడుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన భారత రాష్ట్ర సమితి ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదన్నారు. కనీసం గతంలో కాంగ్రెస్ శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులను కూడా ఆ పార్టీ పూర్తి చేయలేకపోయిందని ఎద్దేవా చేశారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడిన ఆయన.. గత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "కృష్ణా నదిపై భారత రాష్ట్ర సమితి ఒక్క ప్రాజెక్టు కూడా ఎందుకు కట్టలేదు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదు. ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ నిర్మించే ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తయిన తర్వాత బనకచర్ల కట్టుకోవచ్చు. -మిగతా 2లో



## బళ్లారి రాఘవ జయంతిలో పాల్గొన్న డీఆర్వో ఓబులేసు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 2)

బళ్లారి రాఘవ 145వ జయంతి సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి బి సిహెచ్ ఓబులేసు ప్రకాశం జిల్లా కలెక్టరు వారి జరిగిన కార్యక్రమంలో నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ చిన్నతనం నుండి రాఘవ కి నాటకాల మీద ఉన్న అశక్తితో నాటకాలలో నటించితో అనుభవం సంపాధించి నాటక రంగ అభివృద్ధికి యెంతో కృషిచేశారని, సామాజిక నాటకాల ద్వారా ప్రజలలో సమాజంలో అనేక విషయాల పట్ల చైతన్యం తీసుకురావడానికి కృషి చేసారని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## 23వ డివిజన్‌లో పింఛన్ పంపిణీ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 2)

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఆదేశానుసారం రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు ఆర్ల వెంకట రత్నం, క్లస్టర్ ఇంచార్జి షేక్ కపిల్ భాషా సూచన మేరకు 23వ డివిజన్ నందు కొత్తగా వచ్చిన వితంతు పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ ఇవ్వడం జరిగింది. డివిజన్‌లో కొత్తగా 7 వితంతు పెన్షన్లు రావడం జరిగింది. ఇంటి పెద్ద దిక్కు కోల్పోయి కుటుంబ భారం మోస్తూ, ఇబ్బందులు పడుతున్న వితంతులకు పెన్షన్ పంపిణీ చెయ్యడం జరిగింది. పెన్షన్ లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ కుటుంబ భారం మోస్తూ, పిల్లలను చదివించుకుంటూ ,ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందుకోవడం చాలా ఆనందంగా ఉందని, కొంచం అయినా ఆర్థిక భారం తగ్గుతుందని పెన్షన్ లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు ఆర్ల వెంకట రత్నం, క్లస్టర్ ఇంచార్జి షేక్ కపిల్ భాషా, ఒంగోలు పార్లమెంట్ ఐటిడిపి ప్రధాన కార్యదర్శి గోపు వీరాంజనేయులు , డివిజన్ అధ్యక్షులు పబ్బిశెట్టి రాము, డివిజన్ కన్వీనర్ షేక్ అక్బర్ భాషా, 106 బూత్ ఇంచార్జి షేక్ అష్రఫ్ అబ్దుల్లా, 107 బూత్ ఇంచార్జి వాయల మల్లిఖార్జున, డివిజన్ సీనియర్ నాయకులు కుంచాల హనుమంతరావు, సచివాలయం సిబ్బంది, వితంతు పెన్షన్ లబ్దిదారులు పాల్గొన్నారు.

## ఇది రైతు ప్రభుత్వం

### రైతులకు ఇచ్చిన హామీని అమలు చేశాం
### అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో
### యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, ఆగస్టు 2)

యర్రగొండపాలెం మండలం, ఆమనిగుడిపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కార్యక్రమంలో గ్రామంలోని రైతులతో కలసి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరియు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించి అన్నదాత సుఖీభవ పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నెరవేరుస్తారని సూపర్ సిక్స్ భాగంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని రైతులకు తమ ఖాతాలో మొదట విడతగా ఏడు వేల రూపాయలు జమ చేస్తున్నట్టు తెలిపాడు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో 39,274 మంది రైతులకు లబ్ధి రూ. 26.33 కోట్లు రైతుల ఖాతాలో నేరుగా రైతుల ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తున్నట్లు యర్రగొండపాలెం నియోజకవర్గం ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చేకూరి సుబ్బారావు నియోజవర్గ రైతు సంఘ అధ్యక్షులు చిట్యాల వెంగల్ రెడ్డి, మండల డెవలప్ అధికారి బి శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కంచర్ల సత్యనారాయణ గౌడ్ ,తోట మహేష్ నాయుడు, పోక వెంకట సుబ్బయ్య, షేక్ మస్తాన్ వలి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మొదటిపేజీ తరువాయి

# రైతుల ఖాతాల్లోకి రూ.7000

## 'అన్నదాత సుఖీభవ'కు చంద్రబాబు శ్రీకారం!

(షణ్ముఖ వెలుగు, ప్రకాశం,ఆగస్టు 02)

ఎన్నికల్లో ఇచ్చిన కీలక హామీని నెరవేర్చే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అడుగులు వేసింది. సూపర్ సిక్స్ పథకాలలో అత్యంత ముఖ్యమైన 'అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించారు. ప్రకాశం జిల్లా, దర్శి మండలం, వీరాయపాలెం గ్రామంలో పచ్చని పొలాల మధ్య రైతన్నలతో కలిసి ఆయన ఈ పథకానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 46,85,838 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి తొలి విడతగా రూ. 7,000 చొప్పున నేరుగా జమ చేశారు. ఈ పథకం కింద రైతులకు ఏటా రూ. 20,000 ఆర్థిక సాయం అందిస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా, తొలి విడతలో రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ. 5,000, కేంద్ర ప్రభుత్వ పీఎం కిసాన్ వాటాగా రూ. 2,000 కలిపి మొత్తం రూ. 7,000 రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు ముఖ్యమంత్రి వివరించారు. ఈ ఒక్క విడతలోనే రాష్ట్రంలోని రైతులకు రూ. 3,175 కోట్ల మేర లబ్ధి చేకూరుతోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 2,343 కోట్లు కేటాయించిందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా రైతులతో ముచ్చటించిన చంద్రబాబు, దేశానికి అన్నం పెట్టే రైతుల మధ్య ఈ పథకాన్ని ప్రారంభించడం తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. "రైతుల కళ్లలో ఆనందాన్ని నేరుగా చూస్తున్నాను. ఎన్ని కష్టాలున్నా రైతులు బాగుండాలన్నదే నా కోరిక. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తుండటం చెప్పలేని సంతృప్తినిస్తోంది," అని ఆయన అన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందుబాటులోకి తెస్తామని, ఏ పంట వేస్తే లాభాలు వస్తాయో అధ్యయనం చేసి సూచనలు అందిస్తామని భరోసా ఇచ్చారు.రైతులకు ఇతర పథకాల ద్వారా కూడా అండగా ఉంటామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డ్రిప్ ఇరిగేషన్‌కు రాయితీలను పెంచామని, ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్‌ను రూ. 1.50కే అందిస్తున్నామని గుర్తుచేశారు. మహిళల కోసం ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, దీపం పథకం కింద ఏటా మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. పథకం అమలులో రైతులకు ఏమైనా సందేహాలుంటే నివృత్తి కోసం ప్రత్యేక పోర్టల్, టోల్ ఫ్రీ నెంబర్ (155251) ఏర్పాటు చేసినట్లు సీఎం తెలిపారు.

## ట్రంప్ 'డెడ్ ఎకానమీ' వ్యాఖ్యలు.. మోదీ స్ట్రాంగ్ కౌంటర్

ఈనేపథ్యంలోనే మోదీ తాజాగా చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

'సిందూర్'ను తమాషా అనడం సిగ్గుచేటు..

ఇక, ఇదే సమావేశంలో కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలపైనా ప్రధాని మోదీ విరుచుకుపడ్డారు. "కళ్లముందు అన్యాయం, ఉన్మాదం జరుగుతుంటే ఆ మహాదేవుడు తన రుద్రరూపాన్ని చూపిస్తాడు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో భారత రుద్ర రూపాన్ని ప్రపంచం చూసింది. మనతో పెట్టుకుంటే పాతాళలోకంలో ఉన్నా వదిలిపెట్టబోమని రుజువు చేశాం. కానీ, సిందూర్ విజయం కొందరికి మింగుడుపడటం లేదు. పాక్ ఉగ్ర స్థావరాల ధ్వంసమైతే కాంగ్రెస్, దాని మిత్ర పార్టీలు కన్నీళ్లు పెట్టుకుంటున్నాయి. అందుకే మన భద్రతా దళాలను అవమానిస్తున్నాయి. అసలు ఆపరేషన్ పేరు కూడా వారికి సమస్యగా మారింది. 'సిందూర్'ను తమాషా అని ఎవరైనా అనగలరా? అలా అనడం నిజంగా సిగ్గుచేటు" ప్రధాని దుయ్యబట్టారు.

ఈ సందర్భంగా ఇటీవల జమ్మూకశ్మీర్‌లో పహల్గాం ఉగ్రవాదులను మట్టుబెట్టిన 'ఆపరేషన్ మహాదేవ్' గురించి కూడా మోదీ ప్రస్తావించారు. "ఆ మహాదేవుడి ఆశీస్సులతోనే పహల్గాంకు ప్రతీకారం తీర్చుకోగలిగాం. అయితే, కొందరు ఆ ఆపరేషన్ జరిగిన సమయాన్ని కూడా అనుమానిస్తున్నారు. దానికి నేనేం చేయగలను. ఉగ్రవాదులు దొరికినప్పుడు చంపకుండా వారాలు చూసుకోవాలా? లేదంటే వారు పారిపోయేందుకు అవకాశం ఇవ్వాలా?" అని మోదీ దుయ్యబట్టారు.

## రైతులను వేధించినందుకే జగన్‌కు ప్రతిపక్ష హోదా దక్కలేదుటి

లాంటి వ్యక్తితో రాష్ట్రానికి, ప్రజలకు ఎప్పటికైనా ప్రమాదమే. ఏడాదిలో భూ సమస్యలు, రెవెన్యూ వివాదాలు పరిష్కారమవుతాయి." అని ప్రత్తిపాటి తెలిపారు.

## గత ప్రభుత్వం వదిలివెళ్లిన రూ.26వేల కోట్ల అప్పులు తీర్చాం

వచ్చాక మద్యం ధరలు తగ్గించాం. అయినా ఆదాయం పెరిగింది. వైకాపా హయాంలో లిక్కర్ డబ్బు ఖజానాలోకి చేరలేదు. బయటకు వెళ్లింది. మద్యం ఆదాయం చాలావరకు ఆ పార్టీ నాయకుల ఖాతాల్లోకి మళ్లింది" అని విజయ్‌కుమార్ పేర్కొన్నారు.

## మోదీ ప్రభుత్వ విధానాలతోనే దేశ ఆర్థిక వ్యవస్థ నాశనమైంది: జైరాం

ప్రాథమికంగా లోపాభూయిష్టమైన జీఎస్టీ వేలకొద్దీ చిరు వ్యాపారాలకు నష్టం కలిగించింది. పెద్ద కంపెనీలు మాత్రమే జీఎస్టీ సమ్మతికి సంబంధించిన ఖర్చును భరించగలుగుతాయి. చైనా దిగుమతుల కారణంగా అనేక సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను మూసివేశారు. భారత పారిశ్రామికవేత్తలు రోజురోజుకీ విదేశీ పౌరసత్వాన్ని పెంచుకుంటున్నారు. ఈ దశాబ్ద కాలంలో అన్ని రంగాలు, తరగతుల్లో ఎక్కువ శాతం భారతీయుల వేతనాలు స్తబ్దుగా ఉన్నాయి" అని రమేశ్ ఆరోపించారు.

## అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి త్వరలో భూమిపూజ

బాలకృష్ణకు వివరించారు. మొత్తం 21 ఎకరాల విస్తీర్ణంలో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మిస్తున్నట్లు బాలకృష్ణ వెల్లడించారు. మూడు దశల్లో ఆసుపత్రి నిర్మాణం ఉంటుందని ఆయన తెలిపారు.

జాతీయ అవార్డు రావడంపై సంతోషం

మహిళా సాధికారత ఆధారంగా తీసిన భగవంత్ కేసరి చిత్రానికి జాతీయ అవార్డు రావడంపై బాలకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ఇకపై తాను తీయబోయే సినిమాలలో సమాజానికి సంబంధించిన మంచి సందేశాలు ఉంటాయని తెలిపారు. హిందూపురం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నట్లు చెప్పారు. పరిశ్రమలు, అంతర్రాష్ట్ర రహదారుల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.

## ప్రజలను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు ఏపీ మంత్రులు చేయొద్దు

ప్రజలను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు ఏపీ మంత్రులు మాట్లాడకూడదు. తెలంగాణకు ద్రోహం చేసింది.. భారత రాష్ట్ర సమితి. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దిల్లీ వెళ్లారు కాబట్టే బనకచర్ల ప్రాజెక్టు ఆగింది. ఏపీ మంత్రి లోకేశ్ తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు చేయకూడదు. 2 లక్షల ఎకరాలు మునిగిపోకుండా పోలవరం కట్టుకోవచ్చు. ముంపు గ్రామాల ప్రజల తరఫున పోరాడేందుకు మేం సిద్ధంగా ఉన్నాం." అని అన్నారు.

## తూచ్.. ట్రంప్ మాటల్లో నిజమే లేదు భారత ప్రభుత్వ వర్గాలు

(షణ్ముఖ వెలుగు,ఢిలీ,ఆగస్టు 02)

రష్యా నుంచి చమురు దిగుమతులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఓర్వలేనితనాన్ని ప్రదర్శిస్తున్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం తన స్పష్టమైన వైఖరిని వెల్లడించినప్పటికీ.. రష్యా చమురును భారత్ కొనుగోలు చేయదని ట్రంప్ మరోసారి వ్యాఖ్యలు చేశారు. వీటికి కూడా కౌంటర్ వచ్చింది."ఇకపై రష్యా ఆయిల్‌ను భారత ప్రభుత్వం కొనుగోలు చేయదన్న విషయం నావరకు వచ్చింది. అది నిజమా..?కాదా..? అనేది నాకు తెలియదు. అది మంచి నిర్ణయమే అయితే ఏం జరుగుతుందో చూద్దాం" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. దీనిపై ప్రభుత్వ వర్గాల నుంచి దీటైన స్పందన వచ్చింది. "భారత చమురు సంస్థలు రష్యా సరఫరాదారుల నుంచి కొనుగోళ్లు కొనసాగిస్తున్నాయి. ధర, రవాణా, ఇతర ఆర్థిక అంశాల ఆధారాలు ఇక్కడ కీలకంగా ఉంటాయి. భారత్ 85 శాతం ఇంధనం దిగుమతి చేసుకుంటోంది.సవాళ్లతో కూడిన పరిస్థితుల్లో మూడో అతిపెద్ద వినియోదారుగా ఉన్న భారత్.. అంతర్జాతీయ నిబంధనలకు పూర్తిగా కట్టుబడి.. అందుబాటు ధరల్లో లభ్యమయ్యే చమురు కొనుగోలును కొనసాగిస్తుంది. దేశ ఇంధన నిర్ణయాలు జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటాయి. అదే సమయంలో ఆ కొనుగోళ్లు అంతర్జాతీయ ఇంధన స్థిరత్వానికి, సమతుల్యతకు కూడా సానుకూలంగా దోహదం చేస్తున్నాయి " అని స్పష్టం చేశాయి.

రష్యా నుంచి భారత్ చమురు కొనడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసిన ట్రంప్ (%ఈళిదీబిజిఖి ఊజీతిళీచీ%).. ఆ రెండు దేశాలవి పతనమైన ఆర్థిక వ్యవస్థలని విమర్శించారు. మరోవైపు భారత్ చమురు కొనడం వల్లే ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధాన్ని కొనసాగించగలుగుతోందని అమెరికా విదేశాంగశాఖ మంత్రి మార్కో రుబియో పేర్కొన్నారు. ఆంక్షల వల్ల అక్కడ చమురు చౌకగా లభిస్తోందని, దురదృష్టవశాత్తూ అదే యుద్ధంలో రష్యా మనుగడకు ఉపయోగపడుతోందన్నారు. దీనిపై ఇప్పటికే భారత విదేశాంగశాఖ (%ఖజూజు%) అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ స్పందిస్తూ.. రష్యా నుంచి చమురు కొనుగోలుకు కట్టుబడి ఉన్నామన్నారు. దేశ ఇంధన ప్రయోజనాలను కాపాడుకోవడంలో భాగంగా అంతర్జాతీయ మార్కెట్లో అత్యుత్తమంగా ఉన్న వాటిని ఎంపిక చేసుకుంటూ ముందుకువెళ్తామన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ వస్తున్న సీఎం చంద్రబాబు

### ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 2)




గత ప్రభుత్వం పది లక్షల కోట్లకు పైగా అప్పులు చేసి వెళ్ళింది. సమర్ధవంతమైన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ లోటు భర్తీ చేసుకుంటూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ వస్తున్నారు. సూపర్ సిక్స్‌లో భాగంగా నాలుగో హామీ అన్నదాత సుఖీభవ కింద రైతుల ఖాతాలో నగదు జమ చేశారని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు వెల్లడించారు. కొత్తపట్నం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో 4212 మంది రైతులకు 2 కోట్ల 94 లక్షల రూపాయల మెగా చెక్కును రైతులకు అందించారు. అనంతరం రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలోని 46 లక్షల 85 వేల 838 మంది రైతులకు 3173 కోట్ల రూపాయలు రైతు ఖాతాల్లో జమ అయినట్లు తెలిపారు. గత ప్రభుత్వం నవరత్నాల్లో ఒక్క పని కూడా చేయలేదని తెలిపారు. నాటి ప్రభుత్వ పథకాలను ప్రస్తావిస్తూ అప్పటి ప్రభుత్వం ప్రజలను ఏవిధంగా మోసం చేసిందో దామచర్ల జనార్ధన్ రావు వివరించారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ సమర్ధవంతమైన నాయకుడు చంద్రబాబు మాటకు కట్టుబడి అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. కొత్తపట్నం మండలంలో 2014 - 2019 మధ్యకాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రస్తుతం చేస్తున్న అభివృద్ధి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పీడీసీసీ బ్యాంకు చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ కామేపల్లి శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, పల్లెపాలెం ఎంపీటీసీ నరసింహారావు, సర్పంచ్ శ్రావణి, తహసీల్దార్ శాంతి, మండల వ్యవసాయ అధికారి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.





షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 03.08.25
ఆదివారం



## పటిష్ట బందోబస్తు నడుమ ప్రశాంతంగా ముగిసిన ముఖ్యమంత్రి పర్యటన

### జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, ఆగస్టు 2)

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దర్శి మండలం తూర్పు వీరాయపాలెంలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ" ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేశారు. ఈ సందర్భంగా (తరువాయి 5లో...)

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# సూపర్ సిక్స్ - సూపర్ సక్సెస్







- అన్నదాత సుఖీభవ పథకం నిధులు విడుదల చేసిన సీఎం
- రైతుల ఖాతాలకు తొలివిడతగా రూ.7 వేల చొప్పున జమ
- 46,85,838 మంది రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ధి
- రైతును రాజు చేయాలన్నదే కూటమి లక్ష్యం
- టెక్నాలజీ ద్వారా పంటలపై సూచనలు
- వచ్చే సీజన్‌కు వెలుగొండ ఫేజ్ 1 పూర్తి చేసి ప్రకాశం జిల్లాకు కృష్ణా నీళ్లు
- రాజకీయ ముసుగేసుకున్న నేరస్తులతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి
- దర్శిలో పచ్చని పొలాలు, రైతన్నల మధ్య

అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం ప్రారంభించిన సీఎం చంద్రబాబు

(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, ఆగస్టు 2)

రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఏ పంట వేస్తే లాభాలు వస్తాయన్నది అధ్యయనం చేసి వారికి సూచనలు జారీ చేస్తామని వెల్లడించారు. సూపర్ సిక్స్ లో ప్రధాన హామీ అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ కార్యక్రమాన్ని శనివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దర్శి మండలం వీరాయపాలెంలో ప్రారంభించారు. పచ్చని పొలాల్లో రైతుల మధ్య కూర్చుని ఈ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. కర్షక సోదరులతో కలిసి పథకాన్ని ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 46,85,838 మంది రైతుల ఖాతాల్లో రూ.7 వేలు జమ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రైతులతో కాసేపు ముచ్చటించారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో గత ప్రభుత్వానికి...కూటమి ప్రభుత్వానికి గల వ్యత్యాసం ఎంత మేర ఉందో చూడాలని సీఎం అన్నారు. ఎన్నికల్లో చేసిన ప్రకటన మేరకు రైతులకు ఏటా రూ.20,000 వేలు ఇస్తామన్న హామీని నెరవేర్చామన్నారు. ఈ పథకం ద్వారా 3 విడతల్లో రైతులకు ఈ పథకాన్ని వర్తింప చేస్తామని సీఎం స్పష్టం చేశారు.

**రైతుల కళ్లలో ఆనందం చూశా**

అన్నదాత సుఖీభవ పథకాన్ని ఇలా పచ్చని పొలాలు, దేశానికి అన్నం పెట్టే రైతుల మధ్య ప్రారంభించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. 'రైతు కళ్లల్లో ఆనందాన్ని నేరుగా చూస్తున్నాను. రైతు ఎప్పటికీ రాజే. కరోనా వంటి విపత్తులోనూ అన్నదాత నాగలి చేతపట్టి పొలంలో పనిచేశాడు. ఎన్ని కష్టాలున్నా రైతులు బాగుండాలనేది నా కోరిక. ఎన్నికలకు ముందు విధ్వంస, సైకో పాలనతో అందర్నీ ఇబ్బంది పెట్టి వారు ఆనందపడ్డారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే సూపర్ సిక్స్ అమలు నాకు మాటల్లో చెప్పలేని సంతోషాన్నిస్తోంది. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు లబ్ధి చేకూరింది. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5,000 చొప్పున జమ చేశాం. దీనికోసం రూ.2,343 కోట్ల నిధుల్ని కేటాయించాము. మొదటి విడతలో కేంద్ర ప్రభుత్వం తన వాటాగా రూ.2,000 చొప్పున రూ.832 కోట్లు ఇస్తోంది. మొదటి విడతలో కేంద్రం-రాష్ట్ర వాటాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7,000 జమ చేశాం. ఈ విడతలో రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ధి కలుగుతోంది." అని సీఎం తెలిపారు.

**సందేహాల నివృత్తికి పోర్టల్, టోల్ ఫ్రీ నెంబర్**

పథకం అమలుకు సంబంధించి రైతులకు ఎలాంటి ఫిర్యాదులు, సందేహాలు ఉన్నా అన్నదాత సుఖీభవ



# రైతు బాగుంటేనే రాష్ట్రం సస్యశ్యామలం

### రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ, బాపట్ల జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్ధసారథి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, ఆగస్టు 2)

రేపల్లె మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ 2025-26 మొదటి విడత పెట్టుబడి సాయం కార్యక్రమానికి రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, బాపట్ల జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్ధసారథి విశిష్ట అతిథిగా హాజరయ్యారు. వారితో పాటు ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి హాజరయ్యారు. మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ఉద్యానవనశాఖ, వ్యవసాయ శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన సహజ సిద్ధంగా పండించిన వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్స్‌ను సందర్శించారు. తదుపరి వారు అన్నదాత సుఖీభవ - పి ఎం కిసాన్ మొదటి విడత సాయం కార్యక్రమంను జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి కొలుసు పార్ధసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో గాని, దేశంలో గాని ఎక్కువ మందికి ఉపాధి కల్పించే రంగం వ్యవసాయ రంగమని ఆయన అన్నారు.



ఎంతమంది జనాభా కలిగిన భూమాత అన్నం పెడుతుందని అన్నారు. అన్నం పెట్టే ప్రతి రైతును ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలకుందని అన్నారు. రైతుకు లాభం వచ్చినా, నష్టం వచ్చినా వ్యవసాయాన్ని మానుకోలేదని అన్నారు. రైతు అహర్నిశలు కష్టపడి ఆ ఒక్క కుటుంభానికే కాకుండా దేశ ప్రజలకు అన్నం పెడుతున్నాడని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యొక్క సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని ఈరోజు నుండి అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు.ఇచ్చిన మాట మేరకు రైతులకు పెట్టుబడి సహాయం కింద ఏడాదికి 20 వేల రూపాయలు అందిస్తున్నామని ఆయన తెలిపారు.మొదటి విడతగా కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం కింద ఇచ్చే 2 వేల రూపాయలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద 5 వేల రూపాయలు జత చేసి మొత్తం 7 వేలను రైతుల ఖాతాల్లో జమ చేయబడుతుందని ఆయన తెలిపారు.ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 46 లక్షల 85 వేల 8 వందల 38 మంది రైతులకు లబ్ధి చేకూరనుందని,ఈ పథకం కోసం ఇప్పటికే 2 వేల 3 వందల 42 కోట్ల రూపాయాలను విడుదల చేయడమైనదని ఆయన తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ యుద్ధ ప్రాతిపాదికన పూర్తి చేయడం జరుగుతుందని, వ్యవసాయానికి నీరు అందించడమే కాకుండా, పొలాలలో ఎక్కువ నీటిని బయటికి పంపడం గాను ప్రభుత్వం డ్రైనేజీల మరమ్మత్తులకు 70 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని ఆయన తెలిపారు.ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చర్యలు తీసుకోవడమైనదని ఆయన తెలిపారు. ప్రభుత్వం రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటుందని ఆయన అన్నారు. రైతు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. రైతుల వద్ద నుండి కొన్న పంటకు 48 గంటలలోపు నగదు వారి ఖాతాలో జమవుతుందని ఆయన తెలిపారు. 13 వేల 5 వందల కోట్ల రూపాయలు రైతులకు ధాన్యం కొనుగోలు కింద డబ్బు చెల్లించడమైనదని ఆయన తెలిపారు. గత ప్రభుత్వ బకాయిలను కూడా ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత 1637 కోట్ల రూపాయలను రైతులకు చెల్లించడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న రైతు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు ఆలోచిస్తూ ఉన్నారని ఆయన అన్నారు. పొగాకు కొనుగోలులో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం 20 లక్షల క్వింటాళ్ల కొనుగోలుకు ప్రభుత్వం అంగీకరించిందని ఆయన తెలిపారు. మామిడి రైతుకు చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా కేజీకి 4 రూపాయలు అదనంగా చెల్లించిందని ఆయన తెలిపారు. రైతులు పురుగు మందుల పిచికారి కొరకు ప్రతి మండలానికి 2 డ్రోన్లను ఇవ్వడం జరిగిందని అని తెలిపారు. (తరువాయి 5లో...)

# అన్నదాత సుఖీభవ దాబా సెట్టింగ్

### రైతులను, మహిళలను ఇబ్బందులకు గురి చేశారు

### దర్శి నియోజకవర్గానికి ఇచ్చిన హామీలు ఏమయ్యాయి

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై వైసిపి జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 2)

అన్నదాత సుఖీభవ ఓ దాబా సెట్టింగ్ అని దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభం సందర్భంగా శనివారం దర్శి పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై వైసిపి జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. ఒంగోలులోని వైసిపి జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో బూచేపల్లి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభోత్సవాన్ని దాబా సెట్టింగ్ పెట్టీ రైతులను, మహిళలను ఇబ్బందులకు గురి చేశారు అని విమర్శించారు. (తరువాయి 5లో...)

# సూపర్ సిక్స్ - సూపర్ సక్సెస్












పోర్టల్‌లోని ఆర్ఎస్ కే లాగిన్ ద్వారా తెలుసుకోవచ్చని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే 155251 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు. "అన్నదాత సుఖీభవ కింద ప్రకాశం జిల్లాకు రూ.186 కోట్లు ఇస్తున్నాం. జిల్లాలోని 2,65,317 లక్షల మంది రైతులకు ఈ పథకం ద్వారా లబ్ధి కలుగుతోంది. అలాగే దర్శి నియోజకవర్గంలో 42,786 మంది రైతులకు రూ.29 కోట్లు ఇస్తున్నాం. దర్శి మండలంలో 10,972 మంది రైతులకు రూ.7.36 కోట్లు ఇస్తున్నాం. ఒక్క వీరాయపాలెంలోనే 476 మంది రైతులకు రూ.31,00,000 లక్షలు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు.

**సూపర్ సిక్స్ అమలు సంతోషాన్నిస్తోంది**

రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా టీడీపీ, బీజేపీ, జనసేన పొత్తు పెట్టుకుని ఎన్నికలకు వెళ్లాం. ప్రజలు బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం చేసింది. చాలా సమస్యలు వచ్చాయి. ఎన్ని కష్టాలున్నా, ఇచ్చినమాట నిలబెట్టుకోవాలని సూపర్ సిక్స్ అమలు చేస్తున్నాం. నేను హామీ ఇచ్చినట్టే పెంచిన రూ. 4000 పింఛను గత ఏడాది ఏప్రిల్ నుంచే ఇచ్చాను. పింఛన్ల కోసం ఏడాదికి 64 లక్షల మందికి రూ. 32,134 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.1000 మాత్రమే పెంచింది. భర్త చనిపోతే భార్యకు వితంతు పెన్షన్ ఎగ్గొట్టారు. ఎవరైనా లబ్ధిదారులు రెండు నెలలు పింఛను తీసుకోకపోయినా మూడు నెలల మొత్తాన్ని ఒకేసారి ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

**15వ తేదీ నుంచి ఉచిత బస్సు**

తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ.15 వేలు ఇచ్చాం. గత ప్రభుత్వం అందరికీ ఇస్తామని ఎన్నికల్లో చెప్పి తీరా గెలిచాక మాట మార్చి ఒక్కరికే పరిమితం చేశారు. దీపం పథకం కింద ఆడబిడ్డల జీవితాల్లో వెలుగులు నింపాను. దీపం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇందుకోసం రూ. 2,700 కోట్లు వెచ్చిస్తున్నాం. ఆగస్టు 15న స్త్రీ శక్తి కింద ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. దీని వల్ల రాష్ట్రంలోని 2 కోట్ల 60 లక్షలమంది మహిళలకు లబ్ధి చేకూరుతుంది. మీ పెద్దలు ఇచ్చిన ఆస్తి కంటే నేను నెలవారీ చేసే సాయమే ఎక్కువ. ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు పెట్టి రూ.5 కే భోజనం పెడుతుంటే గత ప్రభుత్వం క్యాంటీన్లను మూసేసిందని సీఎం చంద్రబాబు అన్నారు.

**డ్రిప్ ఇరిగేషన్‌లో దేశంలో ఏపీ టాప్**

వ్యవసాయాన్ని నిలబెట్టేందుకు, రైతుల జీవితాలను బాగు చేసేందుకు ఈ ప్రభుత్వం అహర్నిశలు పనిచేస్తోంది. ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గించి ఉన్నంతలో ప్రకృతి సేద్యం వైపు రైతులు వెళ్లాలి. ఈ ఏడాది పొలం పిలుస్తోంది కార్యక్రమం కింద 15,424 గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాం. నేను డ్రిప్ ఇరిగేషన్ కింద రైతులకు 90 శాతం సబ్సిడీ ఇస్తే గత ప్రభుత్వం రద్దు చేసింది. డ్రిప్ ఇరిగేషన్ రాయితీని ఎస్సీ, ఎస్టీలకు 100 శాతానికి, రాయలసీమ-ప్రకాశం జిల్లాలో 90 శాతానికి, కోస్తాలో 70 శాతానికి పెంచాం. గతేడాది 1,17,880 హెక్టార్లకు డ్రిప్ విస్తరించాం. దీని వల్ల 1.11 లక్షల మంది రైతులు లబ్ధి పొందారు. డ్రిప్ ఇరిగేషన్ లో ఏపీనే దేశంలో నెంబర్ వన్ గా ఉంది. ఆక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ సరఫరా చేస్తున్నాం. మత్స్య కార సేవలో సాయాన్ని రూ.10,000 నుంచి రూ.20,000కు పెంచాం. దీని వల్ల 1,29,178 మత్స్య కార కుటుంబాలు రూ.259 కోట్లు అందించాం. 26 వేల మంది రైతులకు 50 శాతం రాయితీపై రూ.61 కోట్లతో వ్యవసాయ పనిముట్లు ఇచ్చాం. సాగుకోసం 875 కిసాన్ డ్రోన్లు త్వరలో సేవలు అందించనున్నాయి. ఈ ఏడాది బడ్జెట్‌లో మరో వెయ్యి కిసాన్ డ్రోన్లు సమకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.

**కూటమిది రైతు ప్రభుత్వం**

పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణా డెల్టాకు నీరిచ్చాను. రైతులు ఏ వాతావరణంలో ఏ పంట వేయాలో , నీరు ఎప్పుడు ఇస్తామో ముందే చెబుతాం. దాని ప్రకారం పంట వేయమని కోరుతున్నాను. ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా 20 మిలియన్ కేజీల పొగాకు కొనుగోళ్లు చేపట్టి రైతులు నష్ట పోకుండా చూశాం. ఇందుకోసం రూ.273 కోట్లు మంజూరు చేశాం. మామిడి రైతులకు కేజీకి రూ.4 చొప్పున అదనంగా ఇచ్చాం. మొత్తం 4,29,521 మెట్రిక్ టన్నుల మామిడి కొనుగోళ్లు పూర్తిచేశాం. 50,922 మంది రైతులకు రూ.172 కోట్లు చెల్లించాం. రైతుల పట్ల కూటమి ప్రభుత్వానికున్న చిత్తశుద్ధి ఇది. 2,358 మెట్రిక్ టన్నుల కోకో కొనుగోళ్లకు కేజీకి రూ.50 చొప్పున రూ.12 కోట్లు చెల్లించాం. మార్కెట్ ఇంటర్ వెన్షన్ కింద మిర్చి క్వింటాకు రూ.11,781 చొప్పున గిట్టుబాటు ధర కల్పించాం. మార్కెట్ ఇంటర్ వెన్షన్ కింద మిర్చి క్వింటాకు రూ.11,781 చొప్పున గిట్టుబాటు ధర కల్పించాం.రూ.8,282 కోట్లతో ఖరీఫ్‌లో 6 లక్షల మంది రైతుల నుంచి 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, రబీలో రూ.4,575 కోట్లతో 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 2 లక్షల మంది రైతుల నుంచి కొనుగోలు చేశాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నాం.

పంటలకు గిట్టుబాటు ధర కల్పించాం

సబ్సిడీ విత్తనాల నుంచి గిట్టుబాటు ధర వరకు అండగా నిలిచాం. 2014-2019 మధ్య మా హయాంలోనే వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ తీసుకువచ్చాం. రూ.15,279 కోట్ల రుణ మాఫీ చేశాం. ఉచితంగా భూసార పరీక్షలు జరిపి 1.33 కోట్ల సాయిల్ హెల్త్ కార్డులు ఇచ్చాం. ఎన్టీఆర్ జలసిరి కింద బోర్లు వేశాం. 6 లక్షల పంట కుంటలు తవ్వించాం. రూ.1,488 కోట్లతో4.99 లక్షల మంది రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు అందించాం. రైతు రథం పేరుతో 23,500 ట్రాక్టర్లు సబ్సిడీపైన పంపిణీ చేశామని సీఎం తెలిపారు.

రిజర్వాయర్లు కళకళలాడుతున్నాయి

ముందు చూపుతో అన్ని రిజర్వాయర్లకు నీరు వదలడంతో 700 టీఎంసీలతో రిజర్వాయర్లన్నీ కళకళలాడుతున్నాయి. శ్రీశైలం, నాగార్జున సాగర్, పులిచింతల, కాటన్ బ్యారేజ్, ప్రకాశం బ్యారేజ్, సోమశిలలో సమృద్ధిగా నీరు ఉంది. ఎవరికీ తాగు, సాగు నీటి కొరత లేకుండా నదుల అనుసంధానం చేస్తాం. భూగర్భ జలాల పెంపుపై ప్రజలు కూడా దృష్టి సారించాలని కోరుతున్నాను. 2014-19 మధ్య కాలంలో సాగునీటి రంగానికి రూ. 68 వేల కోట్లు ఖర్చు చేయగా గత ప్రభుత్వం రూ. 12 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. గత పాలకులు ఉచిత బీమా పథకాన్ని నాశనం చేస్తే కూటమి అధికారంలోకి వచ్చాక మళ్లీ మేం దాన్ని పునరుద్ధరించాం. వైసీపీ హయాంలో రూ.1,670 కోట్ల ధాన్యం డబ్బులను రైతులకు ఎగ్గొట్టారు. కూటమి వచ్చాకే ఆ బకాయిలన్నీ చెల్లించాం. గుండ్లకమ్మ గేట్లకు మేం మరమ్మతులు చేసి ప్రాజెక్టును సంరంక్షించాం. వెలిగొండను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. వచ్చే సీజన్ కి ఫేజ్ వన్ పూర్తిచేసి కృష్ణా జలాలు వెలిగొండ ద్వారా ప్రకాశం జిల్లాకు తీసుకువస్తాం. 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.

**రాజకీయ ముసుగు వేసుకున్న నేరస్తులతో జాగ్రత్త**

రాజకీయ ముసుగు వేసుకున్న నేరస్తులతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. 47 ఏళ్ల రాజకీయ జీవితంలో 15 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నాను. గతంలో ఎన్నడూ చూడని కొత్త రాజకీయాలు చూస్తున్నాను. మన రాష్ట్రంలో ఉన్న ఒక పార్టీ ...అమరావతి ఆడబిడ్డలను వేశ్యలుగా చిత్రీకరించింది. ఆ పార్టీ అధినేత ప్రకాశం జిల్లా పొదిలి వచ్చినప్పుడు ఆడబిడ్డలు క్షమాపణ చెప్పమని కోరగా వారిపై దౌర్జన్యం చేశారు. టీడీపీ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని వైసీపీ నేత నల్లపురెడ్డి పశువులా దూషించాడు. పార్టీ అధినేత ఏం చేశాడు? మందలించకుండా.. మా వాళ్లకు చెప్తే చాలు...ఇళ్లలోకి పోయి రప్పా రప్పా లేపేస్తారని అంటున్నాడు. బాబాయ్ హత్య విషయంలో నన్నూ ఏమార్చారు. పల్నాడులో వైసీపీ కార్యకర్త ఆయన కారు కిందే పడితే ఎత్తి పొదల్లో పడేశారు. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం లో మామిడికి ధర లేదని మామిడి పళ్లను ట్రాక్టర్ల కింద తొక్కించి రాజకీయ విన్యాసం చేశాడు. నెల్లూరులో జనం వచ్చినట్టు ఫేక్ వీడియో ప్రదర్శించాడు.

**జగన్‌ను చూసి బూతులు నేర్చుకోవాలా**

రాజకీయ పార్టీలు ప్రజల కోసం పని చేయాలి. వారి అంతిమ లక్ష్యం అధికారమైనప్పటికీ నైతిక విలువలు, పద్దతులు, నిబంధనలు, కట్టుబాట్లు తప్పనిసరిగా పాటించాలి. జగన్ ను చూసి రప్పా రప్పా, బూతుల పంచాంగం, గొడ్డలి వేట్లు నేర్చుకోవాలా? పేదల ప్రాణాలు, ఆస్తులు కాపాడేందుకు నేను పనిచేస్తున్నాను. నేను అభివృద్ధి చేసిన తెలంగాణ ఎలా ఉందో చూశారుగా. అంతకు మిన్నగా ఏపీని 2047 నాటికి దేశంలోనే నెంబర్ వన్ గా తయారు చేస్తానని సీఎం చంద్రబాబు తెలిపారు.





# సూపర్ సిక్స్ - సూపర్ సక్సెస్












# పటిష్ట బందోబస్తు నడుమ ప్రశాంతంగా ముగిసిన ముఖ్యమంత్రి పర్యటన




హెలిప్యాడ్ వద్ద గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ఠ త్రిపాఠి, ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. తదనంతరం తూర్పు వీరాయపాలెంలో ఏర్పాటు చేసిన ప్రజావేదికలో ముఖ్యమంత్రి పాల్గొని, అనంతరం విజయవంతంగా పర్యటనను ముగించి బయలుదేరారు. పర్యటనకు ముందు, హెలిప్యాడ్, వి.ఐ.పి. రూట్, ప్రజావేదిక ప్రదేశం ,పార్కింగ్ ప్రాంతాలను గుంటూరు రేంజ్ ఐ.జీ , జిల్లా ఎస్పీ సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. సిసిటివి కెమెరాలు, డ్రోన్ కెమెరాల ద్వారా ప్రజావేదిక, హెలిప్యాడ్, ప్రధాన మార్గాలపై నిఘా ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. బందోబస్తు విజయవంతంగా పూర్తి చేసినందుకు ప్రజా వేదిక, రూట్, ట్రాఫిక్, బందోబస్తు అధికారులు, మహిళా సిబ్బందిని ఎస్పీ అభినందించారు. పటిష్టమైన ప్రణాళికను రూపొందించుకుని విధులను నిర్వర్తిస్తే, ఏ కార్యక్రమం అయిన విజయవంతంగా నిర్వహించగలమని పేర్కొన్నారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లతో పాటు ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో ముఖ్యమంత్రి పర్యటన విజయవంతమైందని తెలిపారు. పర్యటనను విజయవంతంగా నిర్వహించిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ అభినందనలు తెలియజేసి, అలాగే సహకరించిన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

# రైతు బాగుంటేనే రాష్ట్రం సస్యశ్యామలం






డ్రోన్ల కొనుగోలుకు 90% సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు.కౌలు రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ వారికి 3,826 కోట్ల రూపాయల రుణాలను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ 2047లో భాగంగా రైతుల సంక్షేమం కోసం పలు పథకాల అమలకు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ మరియు స్టాంప్లస్ శాఖ మంత్రి అనగానే సత్యప్రసాద్ మాట్లాడుతూ, రైతు సోదరులకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రోజుకు 20 గంటలు పని చేస్తున్నారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్న రైతు కళ్ళల్లో ఆనందం చూడడం కోసం పలు పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని ఆయన అన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ ప్రకారం రైతులకు కొత్తగా పాసు పుస్తకాలు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకోవాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాలు అందని వారు అధికారులను కలిసి వాటిని పొందాలని ఆయన తెలిపారు. రేపల్లె నియోజకవర్గం లో ఎక్కువ మంది వ్యవసాయ కుటుంబాలు ఉన్నారని ఆయన తెలిపారు.రేపల్లె నియోజకవర్గం లో 28 వేల 634మంది రైతు కుటుంబలకు 18 కోట్ల 95 లక్షల రూపాయలు అన్నదాత సుఖీభవ- పి ఎం కిసాన్ పథకం కింద అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ పిక్స్ హామీలలో 3 హామీలు మహిళలకు సంబంధించినవని ఆయన తెలిపారు. అన్నదాత సుఖీభవ రైతు అన్నలకు, అక్కలకు చేసిన హామీ అని ఆయన తెలిపారు. మీరు కోరిన డబుల్ ఇంజన్ సర్కార్ దేశంలోనూ, రాష్ట్రంలోనూ పరిపాలన సాగిస్తుందని ఆయన అన్నారు. మహిళలకు తల్లికి వందనం, పెన్షన్లు, రెండో విడత ఎల్పిజి సిలిండర్ పంపిణీ జరుగుతుందని ఆయన అన్నారు. ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. దేశం మొత్తం మీద 10 కోట్ల మంది రైతులకు పీఎం కిసాన్ పథకం కింద ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిధులు విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. సొంత భూమి కలిగిన వారికి మాత్రమే కాకుండా, కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్ లకు కూడా ఈ పథకం వర్తింపజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. రైతన్నలు,అక్కలు అన్నదాత సుఖీభవ అందకపోతే వారి వివరాలు రిజిస్ట్రేషన్ కోసం 155251 కాల్ సెంటర్ కు ఫోన్ చేసి పరిష్కారం చేసుకోవచ్చును. అన్నదాతతోనే దేశ ప్రగతి సాధ్యమని నమ్మిన వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ, ఈరోజు నిజమైన రైతు పండగని, పెద్ద ఎత్తున ఈ పండగ వాతావరణం లో ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం అన్నదాత సుఖీభవ కార్యక్రమం నిర్వహించుకోవడం ఎంతో సంతోషదాయకమని ఆయన అన్నారు. అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకం కింద ప్రతి రైతుకు మొదటి విడతలో భాగంగా 7 వేల రూపాయలు వారి బ్యాంక్ అకౌంట్లలో జమైనట్లు వారి ఫోన్లకు మెసేజ్లు వస్తున్నాయని ఆయన తెలిపారు. ప్రతి రైతుకు సంవత్సరానికి 20 వేల రూపాయలు ఈ పథకం కింద అందుతుందని ఆయన అన్నారు. ఈ మొత్తం రైతులకు పెట్టుబడి సాయం కింద అక్కరకు వస్తుందని ఆయన అన్నారు. ఈ నగదును వ్యవసాయ ఖర్చుల కింద వాడుకోవచ్చు అన్నారు. విత్తనము నుండి విక్రయం వరకు ప్రభుత్వం రైతుకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా కూడా యూరియా కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో అన్ని జలాశయాలు నీటితో నిండుకుండలా ఉన్నాయి ఆయన తెలిపారు. ఆ నీటిని కాలువలకు, పంట కాలువలకు విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. వెల్లటూరు ఆక్విడెక్ట్ పనులకు శంకుస్థాపన చేసిన రోజు నుండి మూడు నెలల్లో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఈ పనులకు 11 కోట్ల రూపాయలు వెచ్చించినట్లు ఆయన తెలిపారు. ఈ పనులను పూర్తి చేసి ఖరీఫ్ లో 35 వేల ఎకరాలకు నీరు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో బ్లాక్ బర్లీని కొనుగోలు చేసేవాళ్లు లేకపోవట వలన, రైతుల ఇబ్బందులను గమనించి బ్లాక్ బర్లీ కొనుగోలుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ఆయన తెలిపారు. బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుకు కమిటీలు వేసి ప్రతి చివరి ఆకు వరకు కొనుగోలు చేయుటకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులకు భరోసా ఇచ్చారని ఆయన తెలిపారు. బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుకు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, సగటు రోజుకు 600 క్వింటాళ్ల పొగాకు కొనుగోలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కొనుగోలు చేసిన పొగాకు నిలువ చేయుటకు ప్రత్యేక గోదాములు కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పంట కాలులలోని గుర్రపుటెక్క, సుయాసులను తొలగించి ఖరీఫ్, రబీలో నీటిని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసి,సకాలంలో వాటిని పూర్తి చేసి రైతులకు నీరు అందించడం జరిగిందని ఆయన తెలిపారు. అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకం కింద బాపట్ల జిల్లాలో లక్ష 60 వేల 441 రైతు కుటుంబాలకు మొదటి విడతగా 7 వేల రూపాయలకు పెట్టుబడి సాయం కింద 108 కోట్ల 47 లక్షల 5 వేల రూపాయల మెగా చిక్కును, అదేవిధంగా రేపల్లె నియోజకవర్గం లోని 28,634 రైతు కుటుంబాలకు మొదటి విడత పెట్టుబడి సాయం కింద 18 కోట్ల 95 లక్షల రూపాయల మెగా చెక్కును, రైతు సంక్షేమంలో మన మంచి ప్రభుత్వం అనే కరపత్రాన్ని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధ శాఖ, బాపట్ల జిల్లా ఇన్చార్జి మంత్రికి కొలుసు పాదసారథి, రెవెన్యూ రిజిస్ట్రేషన్, స్టాంప్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ జె వెంకటమురళి కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎం సుబ్రహ్మణ్యేశ్వరరావు, రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి రామలక్ష్మి, రేపల్లె మార్కెట్ యార్డ్ చైర్మన్ మత్తి అనురాధ భాస్కరరావు, కూచినపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ బోగి బోయిన వెంకటేశ్వరరావు, రేపల్లె సహాయ వ్యవసాయ సంచాలకులు అద్దేపల్లి లక్ష్మి, రేపల్లె తహసీల్దార్ శ్రీనివాసరావు, కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు చైర్మన్ పంతాని మురలీధర్ రావు, రేపల్లె మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ దాబా సెట్టింగ్

గత వైసీపీ ప్రభుత్వంలో 53లక్షల 53 వేల మంది లబ్ధిదారులు ఉంటే కూటమి ప్రభుత్వంలో 46 లక్షల 86వేల మంది ఉన్నారు అని మిగిలిన 7 లక్షల మంది ఏమయ్యారని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో అన్నదాత సుఖీభవ పథకం క్రింద అర్హులైన లబ్ధిదారులకు కేంద్రం ఇచ్చే ఆరు వేలు తోపాటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి 20 వేలు కలిపి మొత్తం రూ.26 వేలు ఇస్తామని చెప్పిన చంద్రబాబు నాయుడు ఇప్పుడు రూ.26 వేలు ఎందుకు ఇవ్వడం లేదని అన్నారు. ప్రకాశం జిల్లాకు దర్శి నియోజకవర్గానికి ఇచ్చిన హామీలు ఏమైనాయి అని మండిపడ్డారు. దర్శి నియోజవర్గ ఇంచార్జిగా ఉన్న ఆమె ఇసుక, మద్యంతో పాటు అనేక అక్రమాలకు పాద్పడుతుందని ఆరోపించారు. టిడిపి పార్టీకి చెందిన బొప్పరకరాజు శ్రీనివాసులు అనే రైతు ఇల్లు కూల్చారని, దీనికి చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ మంత్రి మేరుగ నాగార్జున, బత్తుల బ్రహ్మానందరెడ్డి, కటారి శంకర్, మన్నం శ్రీధర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# బళ్లారి రాఘవ జీవితం స్ఫూర్తిదాయకం జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్




**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, ఆగస్టు 2)**

ప్రముఖ రంగస్థల నటుడు, సామాజిక సంస్కర్త బళ్లారి రాఘవ జయంతిని పురస్కరించుకొని బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్, ఆర్డీవో గ్లోరియ, డిప్యూటీ కలెక్టర్ నాగిరెడ్డి, తహసీల్దార్ షేక్ షాలీమా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని రాఘవ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బళ్లారి రాఘవ కేవలం నటుడేగాక సామాజిక విలువలకు ప్రాధాన్యత ఇచ్చిన కళాకారుడని పేర్కొన్నారు. భావోద్వేగాలకు, వాస్తవికతకు ప్రాధాన్యత ఇచ్చిన ఆయన నాటకాలు సమాజాన్ని చైతన్యపరిచేలా ఉన్నాయని కొనియాడారు. కళను వినోదంగా కాకుండా సామాజిక మార్పు కోసం వేదికగా వాడిన ఘనత రాఘవదేనన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకుపాటిని ఆశీర్వదించిన శ్రీకాళహస్తి ఆలయ పురోహితులు



(షణ్ముఖ వెలుగు, పామూరు, ఆగస్టు 2)
శనివారం ప్రముఖ పుణ్యక్షేత్రం మాలకొండ లక్ష్మీ నరసింహ స్వామిని, మొగిలిచర్ల దత్తాత్రేయ స్వామిని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో ఆకుపాటి వెంకటేష్‌తో ఉన్న పరిచయంతో శ్రీకాళహస్తి ఆలయ పురోహితులు జిల్లా ఎంపీటీసీల సంఘం ఆకుపాటి నివాసానికి వచ్చి ఆకుపాటి కుటుంబ సభ్యులను వేదమంత్రాలతో ఆశీర్వదించి, స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో బంధు మిత్రులు ఖుషీ రాయల్, జైరామ్ రాయల్, నరసింహారావు, నారాయణ, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ లైవ్ వీక్షించిన రైతులు





(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 2)
మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రంల నందు అన్నదాత సుఖీభవ , పీఎం కిసాన్ కు సంబంధించిన ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి ద్వారా రైతులకి అన్న దాత సుఖీభవ –పీఎం కిసాన్ నిధులు విడుదల చేయడం జరిగింది. ఆ కార్యక్రం సంబంధించిన లైవ్ ప్రోగ్రాం ద్వారా రైతులు వీక్షించడం జరిగింది. అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్ పథకానికి సంబంధించి పొదిలి మండలం లో 8363 మంది రైతులకు గాను మొదటి విడత కింద రూ. 5,85,41000 (ఐదుకోట్ల యనబై ఐదు లక్షల నలబై ఒక వేల రూపాయలు ) శనివారం రైతుల ఖాతా నందు జమ చేయడం జరిగింది. ఇందులో భాగంగా కుంచేపల్లి గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో పొదిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సయ్యద్ ఇమాంసా, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికూటి అనిల్ కుమార్, మాదాలవారిపాలెం సొసైటీ ప్రెసిడెంట్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, దోర్నాల అంజిరెడ్డి, రైతు సోదరులు అందరూ పాల్గొన్నారు. మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రంల పరిధిలో సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, ఆ గ్రామంలోని రైతులు పాల్గొని విజయవంతం చేసారు.

## చీమకుర్తి ఎస్సీ హాస్టల్లో విద్యార్థిని జుట్టు కత్తిరించిన ఘటనపై సమగ్ర విచారణ చేయండి

### చీమకుర్తి ఎస్ఎఫ్ఐ కమిటీ డిమాండ్




(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, ఆగస్టు 2)
చీమకుర్తి ఎస్సీ బాలికల హాస్టల్లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని యొక్క జుట్టును తెల్లవారుజామున తెలియని వ్యక్తులు కత్తిరించడం జరిగింది. ఈ విషయాన్నిసోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వినోద్, సహాయక కార్యదర్శి దేవరాజు విద్యార్థిని యొక్క కుటుంబంతో, ఆవిద్యార్థినితో మాట్లాడి విషయాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. స్కూల్స్ సిబ్బంది, హాస్టల్ పరిసర ప్రాంత ప్రజలతో మాట్లాడినప్పుడు హాస్టల్ సిబ్బంది పర్యవేక్షణ లోపం స్పష్టమవుతుంది. హాస్టల్ వార్డెన్ స్థానికంగా నివాసం ఉండి, చిన్నచిన్న మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించాలి. జిల్లా అధికారులు ఈ విషయంలో జోక్యం చేసుకొని సమస్యను వెంటనే పరిష్కరించి ఈ హాస్టల్ సజావుగా సాగడానికి, విద్యార్థుల మధ్య స్నేహభావం పెంచి, స్వేచ్ఛ వాతావరణం కల్పించడానికి అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు.

# కూటమితోనే ప్రజా సంక్షేమం!

### టీడీపీ జనసేన నేతలు వెల్లడి

### నిడమానూరు గ్రామంలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

(షణ్ముఖ వెలుగు, నాగులుప్పలపాడు, ఆగస్టు 2)
ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌లు రాష్ట్రంలో ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నిబద్ధతతో అమలు చేస్తున్నారని నిడమానూరు కూటమి నేతలు స్పష్టం చేశారు. శనివారం సంతనూతలపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే బీఎన్. విజయ్ కుమార్ ఆదేశాల మేరకు నాగులుప్పలపాడు మండలం బి నిడమానూరు గ్రామంలో కూటమి నేతల ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అందచేసారు. ఈ సందర్భంగా టీడీపీ జనసేన నాయకులు మాట్లాడుతూ... ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం గతంలో అందిస్తున్న సామాజిక పెన్షన్లను రూ. 3,000 నుండి ఒక్కసారిగా పెంచి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద రూ.4,000 అందించడం జరిగిందన్నారు. ఈ రోజు నుంచి రాష్ట్రంలో కొత్తగా లక్షా 8వేల 206 మందికి స్పౌజ్ పింఛన్లు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో 5 వేల 174 మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందించినట్లు తెలిపారు. అందులో భాగంలో నిడమానూరు అంబేద్కర్ కాలనీలో నూతన ఫెన్షన్ లబ్ధిదారులైన ఊదరగుడి రూతు, ఊదరగుడి రాగమ్మ, కసుకుర్తి వెంకట సుబ్బులు, నూకతోటి కుమారి లతో పాటు ఫెన్షన్ దారులందరికీ రూ.4,000 చొప్పున ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను స్వయంగా ఇంటివద్దకే వెళ్ళి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు ఏఎంసీ డైరెక్టర్ పైడి నాగేశ్వరరావు, గ్రామ కూటమి నాయకులు ఊదరగుడి వెంకటేశ్వర్లు, శ్యామ్ బాబు, లక్కెనబోయిన మోషే, మారెళ్ళ బాలకోటయ్య, భీమవరపు శ్రీనివాసరావు, కనపర్తి శ్రీనివాసరావు, యారామల బాబూరావు, ఊదరగుడి స్టాలిన్ బాబులతో పాటు పంచాయతీ సెక్రటరీ నాయక్, సిబ్బంది ముబిన్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.





# 19 డిమాండ్లతో ఫ్యాప్టో ఆధ్వర్యంలో ధర్నా





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 2)
ప్రకాశం జిల్లా ఫ్యాప్టో చైర్మన్ ఎర్రయ్య అధ్యక్షతన ప్రకాశం జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ ఎదుట ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించారు. ప్రకాశం జిల్లా ఫ్యాప్టోస్ సెక్రెటరీ జనరల్ ఎస్ కే ఎండి రఫీ ఫ్యాప్టో కార్యవర్గాన్ని ధర్నా శిబిరంలోనికి ఆహ్వానించారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి వీరాంజనేయులు మాట్లాడుతూ ఉపాధ్యాయులను బోధనేతర పనులు తగ్గించాలని, బలవంతపు పి 4 కార్యక్రమాన్ని ఉపాధ్యాయులకు నిర్బంధం చేయకూడదన్నారు. ఇటీవల బదిలీలు ప్రమోషన్లు తీసుకున్న మరియు పొజిషన్ ఐడీలు రాని ఉపాధ్యాయులకు తక్షణమే జీతాలు చెల్లించాలన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయులకు జిపిఎఫ్ తదితర సమస్యలను పరిష్కరించాలని అంతర్ జిల్లాల బదిలీలను చేపట్టాలని ఉన్నారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీమతి సిహెచ్ మంజుల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి గారు ఉపాధ్యాయ సంఘాలతో సమావేశాలు నిర్వహించడం లేదని గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా ఏమీ లేదని, ఆంగ్ల మద్యంతో పాటు తెలుగు మాధ్యమాన్ని కూడా సమాంతరంగా కొనసాగించాలని పరీక్షలను తెలుగులో రాసి అవకాశం కల్పించాలని అన్నారు. ఎస్ టి యు రాష్ట్ర బాధ్యులు బి వెంగళల్ రెడ్డి మాట్లాడుతూ అన్ని జబ్బులకు అన్ని హాస్పిటల్లో ఉపయోగపడే విధంగా హెల్త్ కార్డులను వినియోగం లోకి తేవాలి. మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లుల విషయంలో నిత్యం ఉత్పన్నమవుతున్న సమస్యలను పరిష్కరించాలి. పి వెంకట్రావు మాట్లాడుతూ బదిలీలలో నూతన స్థానాలను కోరుకున్న వారిని ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసి వెంటనే రిలీవ్ చేయాలి అన్నారు. సూపర్ న్యూమరి పోస్టులను సృష్టించి గ్రేడ్ 2 పండిట్లు పదోన్నతులు కల్పించాలన్నారు. ఎం ఈ ఓ రాష్ట్ర సంఘం నాయకులు టి కిషోర్ బాబు మాట్లాడుతూ ఎం ఈ ఓ పోస్టులను భర్తీ చేసే క్రమంలో గాని ఇన్చార్జ్ ఇచ్చే క్రమంలో గానీ జీవో నెంబర్ 73 ప్రకారం ఉమ్మడి సీనియార్టీని తీసుకోవాలని అన్నారు . ఎంఈఓ జిల్లా సంఘం నాయకులు నాగేంద్ర వదన మాట్లాడుతూ మరి దారుణంగా గవర్నమెంట్ మేనేజ్మెంట్ లో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్లకు ఎంఈఓ పోస్టులు గా నియమించడం చాలా దుర్మార్గం ఈ ప్రభుత్వం గురువుల మధ్య చిచ్చు రేపడమే కంకణం కట్టుకున్నట్టు ఉన్నది తక్షణమే ఏకీకృత సర్వీస్ రూల్స్ ను అమలులోకి తేవాలని అన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ హై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో నెంబర్ 57 ను , అమలు చేయాలని, 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ పునరుద్ధరించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గతంలో ఇచ్చిన హామీలో భాగంగా ఒక సంవత్సరం లోపు పాత పెన్షన్ ను పునరుద్ధరిస్తాం అన్నా హామీని అమలు చేయాలన్నారు. 12 వేతన సంఘాన్ని నియమించాలని తక్షణమే మధ్యంతర భృతి 30% ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీటీఎఫ్ 257 జిల్లా ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాసులు మాట్లాడుతూ పంచాయతీరాజ్ యాజమాన్యంలో పెండింగ్లో ఉన్న కారుణ్య నియమకాలు తక్షణమే చేపట్టాలి కలెక్టర్ పూల ద్వారా వెంటనే పోస్టింగులు ఇవ్వాలి ఉపాధ్యాయులకు ఉద్యోగులకు డిఏలను ప్రకటించాలి 11వ పిఆర్సి బకాయిలను సరెండా లీవ్ బకాయిలను, వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఫ్యాప్టోస్ సెక్రెటరీ జనరల్ ఎస్ కే ఎండి రఫీ మాట్లాడుతూ హై స్కూల్ ప్లస్ లలో వెంటనే ఉపాధ్యాయ నియామకాలు చేపట్టి యధాతథంగా కొనసాగించా లన్నారు ఇంకా పదవి కాలం పూర్తికాని స్కూల్ గేమ్స్ సెక్రెటరీ లను తొలగించడం సరైనది కాదు తిరిగి వారిని కొనసాగించాలన్నారు పై కార్యక్రమంలో హెచ్ఎం అసోసియేషన్ నుండి వై వెంకట్రావు ,ఏపీటీఎఫ్ 1938 బాధ్యులు బి వెంకట్రావు, యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ రవి, ఎస్ టి యు రాష్ట్ర నాయకులు చల్లా శ్రీను,పెన్షనర్స్ సంఘం నుంచి టీవీ సుబ్బారావు, పరిటాల సుబ్బయ్య, ఎం చిన్నస్వామి, జి ఉమామహేశ్వరి, ఎం తిరుమల, బషీరా, తదితరులు పాల్గొన్నారు.



# అధునాతన సాంకేతికతతో వైద్యరంగంలో నూతన ఉత్తేజం

## ఆంధ్రప్రదేశ్ వైద్య మండలి చైర్మన్ దగ్గుమాటి శ్రీహరి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 2)
అధునాతన సాంకేతికను అందిపుచ్చుకొని వైద్యరంగంలో నూతన ఉత్తేజం తీసుకురావడం జరుగుతుందని ఆంధ్ర ప్రదేశ్ వైద్య మండలి చైర్మన్ దగ్గుమాటి శ్రీహరి అన్నారు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ వైద్య మండలి సంయుక్త ఆధ్వర్యంలో ఒంగోలు రిమ్స్ వైద్య కళాశాల నందు మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ పొందిన వైద్యులకు సర్టిఫికెట్స్ ను అందజేశారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూన్ 7వ తేదీన ఈ ప్రక్రియ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించినట్లు తెలియజేశారు, ప్రతి శని ఆదివారాలలో ఈ కార్యక్రమం జరుగుతుందని అందులో భాగంగా ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలు నందు రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేపట్టడం జరిగిందన్నారు. ప్రజల వద్దకు పాలన లాగా డాక్టర్ల వద్దకు మెడికల్ కౌన్సిల్ చేయవలెను తీసుకువెళ్లాలని సంకల్పంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని పేర్కొన్నారు. 2014 – 19 మధ్య కాలంలో జరిగిన వైద్య మండలి సేవలను తిరిగి మరల కొనసాగించడం జరుగుతుందని అన్నారు. వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేస్తామని తెలిపిన ఆయన వైద్యులందరూ తప్పనిసరిగా మెడికల్ కౌన్సిల్ నియమ, నిబంధనలను పాటించాలని కోరారు. నిబంధనలను పాటించని వైద్యులపై మెడికల్ కౌన్సిల్ యాక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్య మండలి సభ్యులు సుబ్బయ్య నాయుడు, మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ స్వర్ణ గీత, ఐఎంఏ పూర్వపు అధ్యక్షులు డాక్టర్ రావిపాటి జయశేఖర్, నరసింహారావు, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ అశోక్ కుమార్, ఐఎంఏ జిల్లా అధ్యక్షులు శివ సీతారామయ్య, సెక్రటరీ జాలాది మణిబాబు, ట్రెజరర్ రమణారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మన్నే వీరయ్య చౌదరి, తదితరులు పాల్గొన్నారు.







# ఇచ్చిన మాటకు కట్టుబడి అన్నదాత సుఖీభవని అమలు చేస్తున్నాం

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి









**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 2)**

ఇచ్చిన మాటకు కట్టుబడి అన్నదాత సుఖీభవని అమలు చేస్తున్నామని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. శనివారం మార్కాపురం మండలంలోని నికరంపల్లి, భూపతి పల్లి గ్రామాలలో అన్నదాత సుఖీభవ పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వైసిపి పాలకులు ఎన్నికల ముందు 2000 పెన్షన్‌ని 3000 పెన్షన్ చేస్తామని చెప్పి ఎన్నికల అనంతరం మూడువేల రూపాయలు చేయడానికి నాలుగున్నర సంవత్సరాలు సమయం పట్టిందని కానీ ఇప్పటి మా ప్రభుత్వం ఇచ్చిన మాట కట్టుబడి ఎన్నికల అనంతరం తొలి నెలలోనే 4000 రూపాయల పెన్షన్ను పెంచామని అదేవిధంగా వికలాంగులకు 6000 రూపాయలు సంపూర్ణ వికలాంగులకు 15 వేల రూపాయలు తల సేమియా మరియు కిడ్నీ వ్యాధిగ్రస్తులకు నెలకు పదివేల రూపాయలు పెన్షన్ను అమలు చేస్తున్నామని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రతి విద్యార్థికి అమ్మఒడి పథకాన్ని అమలు చేస్తామని చెప్పారని ఎన్నికల అనంతరం మాట మార్చి కుటుంబంలో ఒక విద్యార్థికి మాత్రమే అమ్మఒడి పథకం అమలు చేశారని కానీ ఇప్పటి మా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్న వారందరికీ సంవత్సరానికి 13వేల రూపాయల చొప్పున ఇచ్చామని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం రైతు భరోసా పేరుతో సంవత్సరానికి 13వేల రూపాయలు మాత్రమే చెల్లించారని కానీ ఇప్పటి మా ప్రభుత్వం సంవత్సరానికి అన్నదాత సుఖీభవ పేరుతో 20వేల రూపాయలు జమ చేస్తున్నామని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో ఒక్కరికైనా ఉద్యోగం కల్పించలేదని ఇప్పటి మా ప్రభుత్వం దాదాపు తొమ్మిది లక్షల కోట్ల పెట్టుబడులతో 8 లక్షల 50 వేల ఉద్యోగాలు కల్పించబోతున్నామని డీఎస్సీ ద్వారా 16 వేల ఆరువందల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చామని అన్నారు. గత పాలకులు ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందించే అన్న క్యాంటీన్లను మూసి వేశారని కానీ ఇప్పటి మా ప్రభుత్వం ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనము అందించే అన్న క్యాంటీన్ పునః ప్రారంభించామని గుర్తు చేశారు. ఈనెల ఆగస్టు 15వ తారీకు నుండి ఇచ్చిన మాటకు కట్టుబడి మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని అన్నారు. ఇదే నికరంపల్లి గ్రామంలో అన్నదాత సుఖీభవ పేరుతో 370 మంది రైతులకు దాదాపు 72 లక్షల రూపాయలు అకౌంట్ లో జమ చేయబోతున్నామని అన్నారు. భూపతి పల్లి గ్రామంలో 1142 మంది రైతులకు రెండు కోట్ల 32 లక్షల రూపాయలు జమ చేయబోతున్నామని అన్నారు. పై అంకెల ద్వారా ప్రజలను మోసం చేశారు ఎవరు ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతున్నారు ప్రజలు గ్రహించాలని అన్నారు. వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేశామని ప్రాజెక్టు ప్రారంభించి గత ముఖ్యమంత్రి వెళ్లిపోయారని ఇంకా నాలుగువేల కోట్ల రూపాయలు ప్రాజెక్టు పూర్తికి అవసరమని దీని ద్వారా వైసీపీ నాయకులు ఈ ప్రాంత ప్రజల చెవులలో పువ్వులు పెట్టి ఈ ప్రాంత ప్రజలను నిలునా దగా చేశారని అన్నారు. గత ప్రభుత్వంలో జిల్లాల పునర్విభజన జరిగినప్పుడు మార్కాపురం జిల్లా ఇవ్వకుండా ఈ ప్రాంత ప్రజలను వంచించారని తద్వారా ఈ ప్రాంతం అభివృద్ధిని అడ్డుకున్నారని తెలియజేశారు. మార్కాపురం సబ్ డివిజన్ లోని 5 మండలాల్లో 33,926 మంది లబ్ధిదారులు ఉన్నారని, వారి ఖాతాలలో శనివారం రూ. 23,74,82,000 జమ కానున్నట్లుగా తెలియజేశారు. ఇందులో కేవలం భూపతిపల్లి గ్రామంలో 1143 మంది లబ్ధిదారులు ఉన్నారని వారి ఖాతాలలో 8,11,000 రూపాయలు జమ కానున్నట్లుగా తెలియజేశారు. ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యేతో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, మార్కాపురం సాహాయ వ్యవసాయ సంచాలకులు డి బాలాజీ నాయక్, మండల వ్యవసాయాధికారిణి కె బుజ్జి బాయ్, నాయకులు, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటున్న కూటమి ప్రభుత్వం

## రైతుల్ని మోసం చేసింది చాలక జగన్ రెడ్డి తప్పుడు ప్రచారం

## వినుకొండలో అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ

**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఆగస్టు 2)**

కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతోందని, సూపర్‌సిక్స్ లో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం అమలు ప్రారంభం అందుకు మరో నిదర్శనమన్నారు రాష్ట్ర విద్యుత్ విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు. రైతుభరోసా పేరిట రైతులకు ఏటా 12,500 ఇస్తామని మోసం చేసి 7,500 ఇచ్చింది చాలక కూటమి ప్రభుత్వం పై లేనిపోని విమర్శలు చేయడం జగన్, వైకాపా దిగజారుడుతనమని మండిపడ్డారు. వినుకొండ మార్కెట్ యార్డులో అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకాన్ని పల్నాడు జిల్లా ఇన్ ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, చీఫ్‌విప్ జీవీ ప్రారంభించి రైతులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి గొట్టిపాటి సుపర్‌సిక్స్ హామీలు ఒక్కొక్కటిగా నేరవేరుస్తున్నామ న్నారు. ఈ ఏడాది పంటలు బాగా పండినా కొనుగోలుదారులు ముందుకు రాకపోతే ప్రభుత్వమే బాధ్యత తీసుకున్న విషయం గుర్తు చేసిన ఆయన రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందజేస్తున్నామన్నారు. కోకో, మామిడి, పొగాకు రైతులను ప్రభుత్వమే ఆదుకుందని తెలిపారు . ఐనా ఏడాది తర్వాత జగన్ బయటకొచ్చి కార్యకర్తలను రెచ్చగొడుతున్నారని, ప్రభుత్వం ఏం చేయలేదని అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. నాడు ఇద్దరు పిల్లలకు డబ్బులు ఇస్తానని, ఒక్కరికే అమ్మఒడి అమలు చేశారని, రైతులకు రూ. 12 వేలు పెట్టుబడి ఇస్తామని మాట తప్పిన వ్యక్తి జగన్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. దొంగ పరామర్శల పేరుతో కార్యకర్తలను చంపిన వ్యక్తి జగన్ అన్న మంత్రిగొట్టిపాటి గత ప్రభుత్వంలో ప్రజాధనాన్ని దోచుకున్న ప్రతీ ఒక్కరికీ శిక్ష పడుతుందన్నారు. ఈ ప్రభుత్వంలో కక్షసాధింపు చర్యలు ఉండవని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు. అనంతరం చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ 46.85లక్షల మందికి ఒకేసారి అన్నదాత సుఖీభవ అందించడం చరిత్రగా పేర్కొన్నారు. ఈ విషయంలో కేంద్రం సహకారానికి ధన్యవాదాలు తెలిపిన జీవీ జగన్ ప్రభుత్వంలో రూ. 12,500 ఇస్తామని మోసం చేసి రూ. 7,500 మాత్రమే ఇచ్చారన్నారు. కానీ సీఎం చంద్రబాబు అన్న మాట ప్రకారం రాష్ట్రం వాటా రూ. 14వేలు, కేంద్రం ఇచ్చే రూ. 6 వేలు కలిపి రూ. 20వేలు ఇస్తున్నారని అన్నారు. ఇదే జగన్ అయిదేళ్ల పాలనలో సంక్షేమ పథకాలకు కోతలు పెట్టారని. రైతులకు సూక్ష్మ పోషకాలు ఎగ్గొట్టారని, సబ్సిడీ యంత్ర పరికరాలు అందించలేదని మండిపడ్డారు. ధాన్యం రైతు లకు రూ. 1674 కోట్లు బకాయి పెడితే తాము కట్టామని , పంటలబీమానూ చెల్లిస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని ఉద్యానపంటల హబ్‌గా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రమిస్తోందన్న జీవీ అందులో భాగంగానే 90%రాయితీలో బిందుసేద్యం సామాగ్రి, సోలార్ పంపుసెట్లు కూడా ఇస్తున్నట్లు తెలిపారు. వినుకొండ, పల్నాడు జిల్లాను ఉద్యాన పంటల కేంద్రంగా తీర్చిదిద్దుతామని. రైతులతలసరి ఆదాయంలో జిల్లాను అగ్రస్థానంలో నిలబెడతామని అన్నారు. పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో గతేడాది కన్నా ఈ సంవత్సరం ముందుగానే సాగర్ జలాలు విడుదల చేశామన్నారు. రైతులు కూడా ఈ ఏడాది ముందుగానే వ్యవసాయం మొదలు పెట్టారన్నారు. విత్తనాలు, ఎరువులు రైతు భరోసా కేంద్రాల ద్వారా సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నాయని, డిమాండ్ కు తగ్గట్లుగా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచామన్నారు. ఎరువులకు రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్న కలెక్టర్ వ్యవసాయ పనులు ప్రారంభానికి ముందే అన్నీ సరఫరా చేస్తున్నామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం అందని రైతుల ఈ-కేవైసీ,కౌలు రైతుల అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత వ్యవసాయ అధికారులపై ఉందన్నారుజిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జున, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.









## వివాహ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 2)**

కందుకూరు పట్టణంలోని ఎస్‌వీఎస్ కళ్యాణ మండపంలో సోమినేని వెంకట్రావు, శ్రీలక్ష్మి కుమార్తె భార్గవి, మనోహర్ వివాహ కార్యక్రమం శుక్రవారం రాత్రి జరగ్గా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

### టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగినేని రామారావు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 2)**

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఆదేశానుసారం 35వ డివిజన్ నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో భాగంగా భర్తలు చనిపోయిన వారి భార్యలకు కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా లక్ష పింఛన్లు మంజూరు చేసిందని టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగినేని రామారావు అన్నారు. అందులో భాగంగా 35వ డివిజన్లో ముగ్గురికి మంజూరు చేయడం జరిగిందన్నారు. వారికి స్థానిక సచివాలయం సిబ్బంది, 35వ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు ముగ్గురికి పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. వారెంతో సంతోషంతో కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా గుమ్మడి వెంకమ్మ, రావినూతల రమాదేవి, చామంతి పూడి గోవిందమ్మ, ముగ్గురు పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ ఇవ్వడం జరిగింది. పెన్షన్ డబ్బులతో మందులకు, తమ అవసరాలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని పెన్షన్ లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో 35వ డివిజన్ అధ్యక్షులు ఎస్ఏటి రాజేష్, 93వ బూత్ ఇన్చార్జి గుండెబొమ్మ వెంకట్రావు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మారెళ్ళ నాగలింగేశ్వరరావు, అబ్బూరి వెంకటేశ్వర్లు, 35 డివిజన్ సచివాలయ అడ్మిన్ చెన్నుపాటి సునీల్, ఎడ్యుకేషన్ డిజిటల్ అసిస్టెంట్ సింగమనేని భాగ్యలక్ష్మి, సచివాలయం సిబ్బంది, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలకు గుడ్, బ్యాడ్ టచ్, సైబర్ నేరాలు, హెల్మెట్ పై అవగాహన

### జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్





**(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, ఆగస్టు 2)**

మండలంలోని పొతకమూరు గ్రామంలోని జడ్పీ హైస్కూల్ చదువుతున్న విద్యార్థులకు గుడ్ , బ్యాడ్ టచ్, సైబర్ నేరాలు, హెల్మెట్ పై కూడా అవగాహన కల్పించారు. ముఖ్యంగా విద్యార్థినులకు గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ మధ్య తేడా తెలుసుకోవడం, స్వీయ రక్షణ, మహిళలపై జరుగుతున్న నేరాలు, ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి కూడా అవగాహన కల్పించారు. ఫోన్లో అనవసరమైన/తెలియని వాటి జోలికి వెళ్ళరాదని, సైబర్ నేరాల పట్ల విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణగా మెలిగి, బాగా చదువుకోవాలని ఉన్నత స్థాయికి చేరుకోని జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలన్నారు. వారి కుటుంబసభ్యులు బైక్ మీద వెళ్లేటప్పుడు రహదారి భద్రత నియమాలు పాటిస్తూ తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకొని వెళ్ళమని చెప్పాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు. ఏదైనా అత్యవసర సమయంలో పోలీసు వారి సహాయం పొందాలంటే అటువంటి సమయంలో సమీపంలోని పోలీస్ స్టేషన్ కు లేదా డయల్ 100, 112 కు కాల్ చేయడం ద్వారా సత్వర సహాయం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఎస్‌బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, సిబ్బంది ఉన్నారు.

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత

## మాది ప్రజా ప్రభుత్వం... చెప్పిందే చేస్తాం... చేసేదే చెప్తాం
## నియోజకవర్గంలో 31,800 మంది రైతులకు
## రూ.22.30 కోట్ల రూపాయల నిధులు విడుదల
## కందుకూరు నియోజకవర్గ రైతులకు ఎప్పుడు అండగా ఉంటా
## సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మరో పథకం అమలు
## అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి








(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 2)

రైతుల సంక్షేమ కూటమి ప్రభుత్వం యొక్క మొదటి ప్రాధాన్యత అని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు మండలం పలుకూరు గ్రామంలో శనివారం అన్నదాత సుఖీభవ మొదటి విడత నిధులు విడుదల కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, రైతులు కళ్ళల్లో సంతోషమే తమ అజెండా అని, అన్నదాత బాగుంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయాన్ని పండుగ చేసి ప్రతి రైతన్నను రారాజుగా చేయడమే లక్ష్యంగా రైతు బాంధవుడు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని ఎమ్మెల్యే తెలిపారు. కందుకూరు నియోజకవర్గంలో 31,800 రైతులకు రూ.22.30 కోట్ల రూపాయలు వారి ఖాతాల్లో జమ అయ్యాయని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కోటిగా అమలు చేస్తున్నామని, గత ప్రభుత్వాని కంటే రెండింతల సంక్షేమం అందిస్తున్నామని తెలిపారు. కందుకూరు నియోజకవర్గంలో రైతులకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తాను ఒక రైతు బిడ్డగా అండగా ఉంటానని, ఇంత పెద్ద మొత్తంలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు నిధులు విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కందుకూరు నియోజకవర్గం రైతుల తరపున హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నామని తెలిపారు. ఎన్నికల హామీల అమలులో భాగంగా సూపర్ సిక్స్ లోని కీలకమైన రెండు హామీలలో ఒకటైన అన్నదాత సుఖీభవ పథకాన్ని ఈరోజు అమలు చేస్తున్నామని, అదేవిధంగా ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని స్త్రీ శక్తి పేరుతో అమలు చేస్తున్నామని తెలిపారు. తొలి విడతగా రైతులు ఖాతాలో రూ.7000 జమ చేస్తున్నామని, ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ.5,000, కేంద్ర ప్రభుత్వం రూ.2,000లను రైతులు ఖాతాలో వేస్తున్నామని తెలిపారు. కౌలు రైతులకు కూడా విడుదల అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు. ఏ రైతును అడిగిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.7,000 రూపాయలు తమ అకౌంట్లో జమ అయ్యాయని ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని, అదేవిధంగా గతంలో రూ.12,500 వేలు తాను ఇస్తానని చెప్పి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.6000లకు రూ.7,500 మాత్రమే కలిపి ఇవ్వడం జరిగిందని, కానీ ఈ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం కేంద్ర ప్రభుత్వ సహాయం, రాష్ట్ర ప్రభుత్వం కలిపి రూ.20,000 ఇస్తామని చెప్పిన విధంగానే రూ.7,000లు ఇవ్వటం చాలా ఆనందంగా ఉందని ప్రతి రైతు చెప్తున్నాడని అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రాన్ని ఆర్థికంగా విచ్ఛిన్నం చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసారని, వైసీపీ నేతలు మద్యం, ఇసుక వ్యాపారం చేసి కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని మూటగట్టుకున్నారని విమర్శించారు. గత వైసిపి ప్రభుత్వములో రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని, కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక రైతులకు సబ్సిడీపై యంత్ర పరికరాలను, రైతుల పండించిన వరి పంటకు గిట్టుబాటు ధరను కల్పించాలని రైతులు అమ్మిన వరి పంట డబ్బులను రైతుల ఖాతాలోకి జమ చేశామని తెలిపారు. ముందుగా అన్నదాత సుఖీభవ నిధులు విడుదల కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఘన స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు శేషారెడ్డి, అబ్దుల్ రెహమాన్ కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బస్సారెడ్డి కృష్ణారెడ్డి, కందుకూరి పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమిట్ల మాల్యాద్రి, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పలుకూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు బొద్దులూరి కొండలరావు, పార్టీ నాయకులు నార్నే రోశయ్య, బూర్సు మాలకొండయ్య ఈదర సుధాకర్, బెల్లం వెంకటేశ్వర్లు స్వర్ణ శ్రీను ఈదర సింగయ్య చెంబేటి శీను తన్నీరు బాబురావు, చెంబే టి హరిబాబు యడ్లపల్లి వెంకట నరసింహం, కాట్రగడ్డ మధుసూదన్ రావు, మద్దినేని ప్రభాకర్, నలదల నరసింహం, కూనం సుబ్బారెడ్డి, కొల్లూరి వెంకటేశ్వర రెడ్డి నాదెళ్ల వెంకటరమణయ్య, షేక్ రఫీ, రెబ్బవరపు మాల్యాద్రి, కల్లూరి శైలజ మరియు అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ రాష్ట్ర పార్లమెంట్ అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం

## సన్న బియ్యం పంపిణీ చేయాలి
## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్







(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 2)

అంగన్వాడీ కేంద్రాలకు రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యాన్ని పంపిణీ చేయాలని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ కోరారు. కనిగిరి పట్టణంలోని 16వ వార్డు వడ్డె పాలెంలో అంగన్వాడి కేంద్రాన్ని శనివారం మున్సిపల్ చైర్మన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెనూ ప్రకారం అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆహారం అందుతుందా? లేదా? అని ఆరా తీశారు. అంగన్వాడి కేంద్రంలో విద్యార్థుల శాతం తక్కువగా ఉండడానికి గమనించి, ప్రభుత్వం ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి అంగన్వాడి కేంద్రాల నిర్వహణ చేపడుతుందని, అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంటే ఎలా అని అంగన్వాడీ టీచర్ ను ప్రశ్నించారు. పిల్లల హాజరు శాతాన్ని ఇంకా పెంచాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలకు మధ్యాహ్న భోజన పథకం కోసం ప్రభుత్వం సన్నబియ్యాన్ని ఇస్తుందని, అదేవిధంగా చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అంగన్వాడీ కేంద్రాలకు కూడా సన్నబియ్యాన్ని ప్రభుత్వం పంపిణీ చేయాలని మున్సిపల్ చైర్మన్ కోరారు.

# రైతుల ఖాతాలో అన్నదాత సుఖీభవ 4.44 కోట్లు జమ





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఆగస్టు 2)

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అన్నదాత సుఖీభవ కింద రైతుల ఖాతాలో 4.44 కోట్లు జమ అయిందని వ్యవసాయ అధికారి వి. రాము శనివారం తెలిపారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో అన్నదాత సుఖీభవ కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రమైన పొన్నలూరులో వ్యవసాయ విస్తరణ అధికారి ఇ సుధీర్ మాట్లాడుతూ మండలంలోని 7645 మంది రైతులు అర్హులుగా ఉన్నారని 4.44 కోట్ల రూపాయలు లబ్ధి జరిగిందని తెలిపారు. ఒక్కొక్క రైతుకు 7000 రూపాయలు చొప్పున తమ ఖాతాలో జమ అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు మండవ మురళీమోహన్, వ్యవసాయ సహాయకులు వెంకటనారాయణ, సుష్మ, రాకేష్, సబియా, మౌలాలి, గ్రామంలోని రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్లు బిగింపు అనుమతించ రాదు

## ప్రజా సంఘాల ఐక్యవేదిక కమిటీ




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 2)

కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఆదేశంతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం... విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం భాగంగా ఆదానిక్ కంపెనీకు స్మార్ట్ మీటర్లు బిగింపు అనుమతించారదంటూ ఆగస్టు 5వ తేదీన విద్యుత్ భవనం వద్ద ధర్నా కార్యక్రమంలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో విలేకరు సమావేశంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక కమిటీ ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లు బిగించవద్దు ప్రూఫ్ ఛార్జీలు ప్రజలపై విద్యుత్ ద్వారాలు విద్యుత్ బారాలు విద్యుత్ బారాళ్ళు ఆపాలని జరుగుతోంది.. ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అధికారంలోకి కూటమి ప్రభుత్వం ప్రధానంగా తెలుగుదేశ ప్రభుత్వం వచ్చిన తర్వాత అదాని స్మార్ట్ మీటర్లు బిగించడానికి కూటమి ప్రభుత్వం ప్రోత్సాహం చేస్తా ఉంది ఈ విధానాన్ని ప్రజలు తెలియజేయడం కోసం, ప్రజా సంఘాల ఐక్యవేదిక సందర్భంగా ప్రజల్ని, విద్యుత్ ట్రూ అప్ చార్జీలపై ప్రజలకు చైతన్యం కల్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగరకార్యదర్శి టి.మహేష్ ,ఐ ఎఫ్ టి యు నాయకులు ఆర్ మోహన్ , ఏఐఎఫ్టియు ఎం ఎస్ సాయి మాట్లాడుతూ స్మార్ట్ మీటరుతో ప్రజలపై అదనపు ద్వారాలు మోస్తూ ప్రజలు సొమ్మును కొల్లగొట్టి అదానికి ఏర్పాటు చేసే పద్ధతిలో ఈరోజు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎవరు ఇస్తున్నారు ఈరోజు వేల రూపాయలు కొనుగోలు చేసి స్మార్ట్ మీటర్లను పేర్లు పెట్టి భవిష్యత్తులో విద్యుత్ వినియోగదారులపై అదనపు భారాలతో పాటు రీఛార్జి చేసుకోకపోయినా నేపథ్యంలో ఏ టైం అయినా కరెంటు కోత పడుతుంది తెలియలేని పరిస్థితి నెలకొంది. ఈ రోజు విద్యుత్తు కనీస సౌకర్యం ప్రజలకి కీలకమైన అంశము దీన్ని కార్పొరేట్ సంస్థలు ఆదానికి అప్పజెప్పడానికి ప్రజల ఆస్తులు ప్రజల సంపదను ప్రజలను కొల్లగొట్టే విధానాన్ని ఆదానికి అప్పజెప్తాన్ని సరైన పద్ధతి కాదని ప్రతిపక్షంలో ఉన్న సమయంలో మీరు చెప్పిన మాటలు ప్రజలకు అమలు చేయాలని లేని ప ప్రజలకు శుభ పరిపాలనని ప్రజల దగ్గరకు వస్తా ఉన్నారు ప్రజల్ని చైతన్యం పరిచి స్థానిక ఎమ్మెల్యేలను, మంత్రులని అడ్డగిస్తామని ఇది ప్రజా పోరాటానికి కాకముందే స్మార్ట్ మీటర్లు ఆపాలని ఆగస్టు 5వ తేదీన విద్యుత్ భవనం వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో సంతకాలు, ఇంటింటి కరపత్ర ప్రచారంలో పాల్గొన్న ప్రజలందరూ కూడా పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంల రైతు కూలి సంఘం నాయకులు లలిత కుమారి, ఎఫ్టియు నాయకులు సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

## ఎఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్ పిలుపు




(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 2)

ఈ నెల 20 నుంచి 25 వరకు ఒంగోలులో జరగనున్న సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్ పిలుపునిచ్చారు. కనిగిరిలోని స్థానిక దర్శి చెంచయ్య భవనంలో శనివారం మధ్యాహ్నం జరిగిన ఎఐటీయూసీ అనుబంధ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశమునకు కె శ్రీదేవి అధ్యక్షత వహించారు. కామ్రేడ్ సయ్యద్ యాసిన్ మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఆవిర్భావం తర్వాత ఒంగోలు నగరంలో రాష్ట్ర మహాసభలను మొట్టమొదటిసారిగా నిర్వహించటం జరుగుతుందని వారు అన్నారు. ఈ మహాసభలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించవలసిన అవసరం మనందరి మీద ఉందన్నారు. ఈ మహాసభలలో వేయి మంది కళాకారులు 100 గొంతులు 100 డబ్బులతో ఉత్సాహపూరిత వాతావరణంలో జరుగుతుందన్నారు. ఈ రాష్ట్ర మహాసభలకు అనేకమంది కళాకారులు గోరేటి వెంకన్న, సుద్దాల అశోక్ తేజ, వందేమాతరం శ్రీనివాస్, నల్లపూసలు బాబ్జి, అలాగే ఏపూరి సోమన్న లాంటి ఎందరో ప్రముఖ కళాకారులతోపాటు జానపద కళాకారులు, కోలాటం, గిరిజన నృత్యాలు, గొల్ల సుద్దులు లాంటి గొప్ప జానపద కళారూపాలు ప్రదర్శించబడతాయని అన్నారు. అలాగే రాష్ట్రం నలుమూలల నుంచి వేలాదిమంది ప్రజలు కార్మికులు పాల్గొంటారని వారు అన్నారు. ఈ మహాసభలకు మన ప్రాంతము నుంచి మరింత మంది పాల్గొని జయప్రదం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు కుమారి, మానస, దీపిక, జులేఖ, స్కూల్ ఆయాల సంఘం జిల్లా నాయకురాలు దాసరి సునీత, మహిళా సంఘం నాయకులు షేక్ బషీరా, రామనబోయిన అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# 14వ డివిజన్‌లో వితంతు పెన్షన్ పంపిణి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 2)

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఆదేశాల మేరకు శనివారం 14వ డివిజన్‌లోని 21వ సచివాలయంలో కొత్తగా వచ్చిన వితంతు పెన్షన్ పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చావాల సుధీర్ బాబు కో కన్వీనర్, లక్ష్మీనారాయణ అడ్వైజర్, ఉంగరాల మోహన్ జనసేన డివిజన్ ప్రెసిడెంట్, నల్లూరి సుబ్బారావు, చావలి గోపి, బెల్లంకొండ రమేష్, బిరుదు రాజు సుబ్బయ్య, మేరీ, రామలక్ష్మి, సునీత, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# చంద్రన్న ఉన్నంత వరకు రైతులకు భరోసా కల్పిస్తాం

## ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు









(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, ఆగస్టు 2)

చంద్రన్న ఉన్నంతవరకు రైతులకు భరోసా కల్పిస్తాం, ఇది మంచి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకం కింద రైతులకు నగదు పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకాశం జిల్లాలో ప్రారంభించారు. దర్శి మండలం వీరాయపాలెం గ్రామంలోని పొలాలలోనే రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని చేపట్టారు. 46.85 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాలకు రూ.3,174 కోట్లు నగదును జమా చేశారు. జిల్లాలో 2,68,165 రైతులకు రూ.122.74 కోట్లు, దర్శి నియోజకవర్గంలోని 42,871 మంది రైతుల బ్యాంకు ఖాతాలకు రూ.29.06 కోట్ల నగదును పంపిణీ చేశామంటూ రైతులైన సుబ్బరత్తమ్మ, పేరయ్యలకు చెక్కు రూపంలో నగదును రాష్ట్ర ముఖ్యమంత్రి అందజేశారు. దర్శి మండలంలో 10,987 మంది రైతులకు రూ.7.69 కోట్లు, తూర్పు వీరాయపాలెంలో 476 మంది రైతులకు రూ.7.20 కోట్లు నగదు ఇచ్చామన్నారు. ఉదయం 11:30 గంటలకు రైతుల వద్దకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి దాదాపు రెండు గంటలపాటు రైతులతో మండుటెండలోనే గడిపారు. వారణాసిలో పి ఎం కిసాన్ నగదు పంపిణీ కార్యక్రమంలో ప్రధానమంత్రి మోడీ హాజరు కాగా, ఆ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని రైతులతో కలిసి నులక మంచాలపైనే కూర్చుని రాష్ట్ర ముఖ్యమంత్రి తిలకించారు. వ్యవసాయ రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పారు. అంతర్జాతీయ మార్కెట్లో ఏ పంటకు డిమాండ్ ఉంది, ఏ పంట ఎక్కడ వేస్తే మంచి దిగుబడులు వస్తాయి, అనుకూలమైన ప్రాంతం, ఏ పంట వెయ్యాలి అనే అంశాలన్నీ సాంకేతికత ద్వారా మీతో వ్యవసాయం చేయిస్తానన్నారు. ప్రకృతి సేద్యంతో వచ్చే ఆహార ఉత్పత్తులన్ని వందేళ్ళ ఆయుష్ నిస్తుంది, దానికి నేను గ్యారెంటీ అంటూ రైతులకు భరోసా కల్పించారు. రైతులు క్షేమంగా ఉండాలి, వారు పండించిన పంటలకు మంచి గిట్టుబాటు ధరలు రావాలని ఆకాంక్షించారు.

అన్నదాత సుఖీభవ నాకెంతో మేలు చేసింది

అనుష, మహిళా రైతు, శంకరాపురం ముండ్లమూరు మండలం

నాకు మూడు ఎకరాల భూమి ఉంటే అందులో బొప్పాయి తోట వేశాను. ఎలాంటి పురుగు మందులు వాడకుండానే సేంద్రియ వ్యవసాయ పద్ధతిలో సాగు చేస్తున్నాను... సార్, దర్శిలో స్టాల్ కూడా ఏర్పాటు చేశాను. చాలామంది రైతులకు సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్నాను. ఇప్పుడు అన్నదాత సుఖీభవ నగదు వచ్చింది. పంటల పెట్టుబడికి నాకెంతో ప్రయోజనం కలుగుతుంది.

సీఎం:- మీలాంటి రైతుల కొరకే అన్నదాత సుఖీభవ నగదు పంపిణీ చేస్తున్నాం. ప్రస్తుతం ఏ పథకాలు మీ ఇంట్లో వారికి వస్తున్నాయి, తల్లికి వందనం, ఉచిత గ్యాస్, ఎన్టీఆర్ పెన్షన్ వస్తుందా అని ప్రశ్నించారు. అవన్నీ వచ్చాయని చెప్పడంతో సూపర్ సిక్స్ పథకాలన్నీ పేదల సంక్షేమం కొరకేనని, సమర్థంగా అమలు చేస్తున్నామని ఆయన చెప్పారు.

నిరుద్యోగులకు స్థిరమైన ఉపాధికి ఎలాంటి చర్యలు తీసుకుంటారు ?

అనిల్ కుమార్ రైతు, తాళ్లూరు

నేను డిగ్రీ చదువుకున్నాను. ఉద్యోగం దొరకకపోవడంతో మూడు ఎకరాలలో కోళ్ల ఫారం ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందుతున్నాను. నాలాగే ఎంతోమంది చదువుకున్న నిరుద్యోగులు ఉన్నారు. అలాంటివారికి ఉపాధి అవకాశాలు ఏమైనా కల్పిస్తారా. మా గ్రామంలో చెరువు ఉంది, రహదారు లేక ఇబ్బందులు పడుతున్నాము.

సీఎం:- మీలాంటి యువతకు ఇంటి వద్దనే ఉండి ఉద్యోగం చేసుకునే అవకాశాలు కల్పిస్తున్నాం. ఇంటి వద్దనే వర్క్ ఫర్ హెూమ్ విధానం వచ్చేసింది. పౌల్ట్రీలు, మేకలు, గొర్రెలు, గేదెలు వంటి యూనిట్ల స్థాపనతో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇంటికి ఒకరిని ఆస్వాహిక పారిశ్రామికవేత్తలను చేయడం, ఒక కుటుంబానికి ఒక ఎం ఎస్ ఎం ఈ పెట్టాలనే యాచనలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. రతన్ టాటా ఇన్నోవేషన్ ప్రోడక్ట్ ఏపీలో ప్రవేశపెడుతున్నామన్నారు. తద్వారా యువతకు అనేక ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. ఆ గ్రామాలను అనుసంధానిస్తూ రహదారులు నిర్మించాలని కలెక్టర్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారు.

వ్యవసాయం సులువుగా ఉండేలా యంత్రాలు ఇప్పించండి

అచ్చిరెడ్డి, రైతు, గట్టపాలెం.

సీఎం:- జవాబుదారీతనంతో పాలన సాగిస్తున్నాం. వాట్సాప్ గవర్నమెంట్ ఏర్పాటు చేసాం, ఆగస్టు 15 నుంచి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తుంది. మీరు ఇంట్లోనే ఉండి ఏ పని కావాలో ఫోన్ లో క్లిక్ చేస్తే, తద్వారా ప్రభుత్వ సేవలు అన్ని పొందవచ్చు. మీ పొలాలలో పంటకు తెగులు వస్తే ఒక్క కాల్ చేయండి,... డ్రోన్ ద్వారా మీకు పురుగుమందులు పిచికారి చేయిస్తాం. అన్ని సేవలు వాట్సాప్ ద్వారానే మీరు పొందొచ్చు. ట్రాక్టర్లు, డ్రిప్ ఇరిగేషన్, మోటార్లు, తదితర యంత్రాలు, డ్రోన్లు తెప్పిస్తున్నాము. బిందు సేద్యం తొలిసారిగా ఏపీలో నేనే ప్రవేశపెట్టాను. రైతులకు ఎంతో మేలు జరుగుతోంది. రైతుల ప్రయోజనం కొరకు మరింతగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని యంత్రాలను అందుబాటులోకి తెస్తాము. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి అచ్చం నాయుడు, 20 సూత్రాల ఏపీ చైర్మన్ లంకా దినకర్ బాబు, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జిల్లా సంయుక్త కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, వివిధ శాఖల రాష్ట్ర, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 9వ డివిజన్‌లో ఎన్‌టిఆర్ సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 2)

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు 9వ డివిజన్లోని కొప్పోలులో ఎన్ టి ఆర్ సామాజిక భద్రత పింఛన్లను అందించారు. కొంతమంది లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి సామాజిక భద్రత పింఛన్లు అందజేశారు. అదే సమయంలో తమ పింఛన్లు పెంచి ఇచ్చిన చంద్రబాబు చల్లంగా ఉండాలంటూ దీవించారు. ఒంగోలు శాసనసభ్యులుగా మీరే గెలుస్తూ ఉండాలంటూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పిడిసిసి బ్యాంకు చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ కామేపల్లి శ్రీనివాసరావు, కార్పొరేటర్ బెంగుళూరి నర్సయ్య, టీడీపీ డివిజన్ అధ్యక్షుడు మునీంద్రా, కన్వీనర్ భాస్కర్, నగర బీసీ సెల్ అధ్యక్షుడు చంద్రశేఖర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు అట్లూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లి శ్రీనివాసరావుకి శుభాకాంక్షలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 2)

మద్దిపాడు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యదర్శి మందపల్లి శ్రీనివాసరావు గారి జన్మదిన కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన మద్దిపాడు మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు (పి.యస్.ఆర్), ఈ కార్యక్రమంలో మండల నాయకులు మండల పార్టీ అధ్యక్షులు ఉప్పుగుండూరు నాగేశ్వరావు, కొత్తపల్లి మాజీ సొసైటీ చైర్మన్ గట్టినేని అయ్యన్న, రాష్ట్ర పార్టీ సెక్రటరీ అడక స్వాములు, ఇతర మండల నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## కొల్లూరుపాడు అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

### సిడిపివో డి మాధవి లత

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 2)

మండల కేంద్రమైన ఉలవపాడు సెక్టార్ కొల్లూరుపాడు-2 అంగన్వాడి కేంద్రంలో సిడిపిఓ డి మాధవిలత ఆదేశాల మేరకు సూపర్వైజర్ కె. రమాదేవి ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు రెండవ రోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు తల్లులు బాలింతలు అందరూ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కె.రమాదేవి మాట్లాడుతూ బిడ్డ పుట్టగానే మొదటి వచ్చే పసుపు పచ్చని పాలలో కొలెస్ట్రాల్ ఉంటుందని బిడ్డకు రోగ నిరోధక శక్తి కింద పనిచేస్తుందని, అదేవిధంగా గర్భవతులు బాలింతలు తినే ఆహారంతో పాటు అంగన్వాడీలో వచ్చే ఆహారం తీసుకోవాలని సమయానికి నిద్ర పోవాలని గర్భం దాల్చిన అప్పటినుండి ప్రసూతి సమయం లోపు 12 కేజీలు అదనపు బరువు పెరగాలని, ప్రతినెల హెచ్ బి పర్సంటేజీ, వెయిట్ చెక్ చేసుకోవాలి తెలియజేశారు. ఏఎన్ఎం, ఎంఎల్ హెచ్పి, ఆశాలు కూడా తల్లిపాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు, తల్లులు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.





## 15వ డివిజన్‌లో వితంతువులకు పెన్షన్ పంపిణి చేసిన డివిజన్ అధ్యక్షులు ఆదినారాయణ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 2)





తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ఆదేశాల మేరకు రాంనగర్ 15డివిజన్ సచివాలయంలో కొత్త వచ్చిన పెన్షన్‌లు (విడో) ఇవ్వడం జరిగింది. డివిజన్ అధ్యక్షులు ఆదినారాయణ మాట్లాడుతూ ఇంటి పెద్ద దిక్కు కోల్పోయి కుటుంబ భారం మోస్తూ ఇబ్బందులు పడుతున్న వితంతులకు పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందని, పెన్షన్ లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, దామచర్ల జనార్ధన్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, పోగుల శివ, షేక్ సిద్ధిక్, షేక్ ఫిరోజ్, గడ్డం మహేష్, గడ్డం పూర్ణచంద్రరావు, మువ్వల పోతురాజు, లకవరపు అరుణ, గడ్డిపాటి మల్లికార్జునరావు, సచివాలయం సిబ్బంది, ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## ప్రతీ వ్యక్తి పుట్టిన రోజున ఒక మొక్క నాటాలి

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 2)



గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మంద్రు ప్రవీణ్ కుమార్ పుట్టినరోజును సందర్భంగా శనివారం గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కనిగిరి పట్టణంలోని సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణవాయువుని ఇచ్చే చెట్లను కాపాడితే భావితరాల కోసం పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ పౌలిన్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ప్రతి పుట్టిన రోజున కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. నాటిన మొక్కలు ఒక తీపి గుర్తుగా ఉండడమే కాకుండా మొక్కలు తిరిగి మనకు మంచి గాలిని, పళ్లను, పరిసరాలకు అందాన్ని ఇస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్ స్నేహితులు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.